జిన్నారంలో కేంద్ర డాక్టర్ల బృందం పర్యటన



నవతెలంగాణ-జిన్నారం

మండల కేంద్రమైన జిన్నారంలో మాస్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ కార్యక్రమంలో భాగంగా కేంద్ర డాక్టర్ల బృందం ప్రత్యేకంగా పర్యటించింది. ఈ సందర్భంగా పెద్దమ్మ గూడెం గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ ఫైలేరియా మాస్ డ్రగ్ సంబంధించిన ప్రోగ్రాంలో టాబ్లెట్స్ వేసుకున్నారా అంటూ డాక్టర్ల బృందం గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. స్థానిక అంగన్వాడీ ప్రాథమిక పాఠశాల నల్తూర్ పాఠశాల హెట్రో డ్రగ్స్ పరిశ్రమను సదరు డాక్టర్ల బృందం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జన్నారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కేంద్ర డాక్టర్ల బృందం ప్రతినిధులు యూనియన్ సెక్రటరీ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా మలై కుమార్ హల్దర్, డాక్టర్ అమర్ సింగ్, ఎన్ వి బి డి సిపి హైదరాబాద్ డిప్యూటీ డైరెక్టర్ వెంకటేశ్వర్లు, సంగారెడ్డి డీఎం ఓ డాక్టర్ ప్రవీణ్, జిన్నారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ కోమల్ తారక్ సిహెచ్ఓ బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు

వసతి గృహాల్లో నాణ్యతలేని భోజనం



ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దాసరి ప్రశాంత్

నవతెలంగాణ-కోహెడ : వసతి గృహాల్లోని విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడంలో వార్డెన్లు నిర్లక్ష్యం వహిస్తున్నారని..నాణ్యమైన భోజనం అందిచేల అధికారులు చోరవ చూపాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దాసరి ప్రశాంత్ కోరారు. శుక్రవారం మండల పరిధిలోని శనిగరం గ్రామంలోని ఎస్సీ,బీసీ వసతి గృహాలను ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దాసరి ప్రశాంత్ ఆకస్మికంగా సందర్శించి వసతి గృహ పరిసరాలను పరిశీలించారు. బీసీ వసతి గృహంలో విద్యార్థులతో కలిసి ఎస్ఎఫ్ఐ నాయకులు భోజనం చేశారు.చౌకగా లభించే అలుగడ్డలతో విద్యార్థులకు భోజనం అందిస్తూ వార్డెన్లు చేతులు దులుపుకుంటున్నారని..మెనూ ప్రకారం భోజనం అమలు కావడంలేదని ప్రశాంత్ ఆవేదన వ్యక్తం చేశారు.బీసీ వసతి గృహ వార్డెన్ అందుబాటులో ఉండకుండా విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని దృష్టికి వచ్చినట్టు ప్రశాంత్ అన్నారు. సంబంధిత జిల్లాధికారులు వసతి గృహాల వార్డెన్లపై ప్రత్యేక దృష్టి సారించి చర్యలు చేపట్టాలని ప్రశాంత్ విజ్ఞప్తి చేశారు. జిల్లా నాయకుడు బత్తుల అభి,అజయ్,అరుణ్ పాల్గొన్నారు.

గెస్ట్ లెక్చరర్స్‌ను తిరిగి తీసుకునే నిర్ణయం పట్ల హర్షం



కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్

నవతెలంగాణ-సంగారెడ్డి

సాంఘిక సంక్షేమ గురుకులాల్లో రాష్ట్ర వ్యాప్తంగా తొలగించిన గెస్ట్ లెక్చరర్స్‌ను తిరిగి తీసుకునే నిర్ణయం పట్ల కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్ హర్షం ప్రకటించారు. 6,500 మంది గెస్ట్ లెక్చరర్స్‌ను విధుల నుంచి ప్రభుత్వం తొలగించించగా , విద్యార్థులు, గెస్ట్ లెక్చరర్స్ పెద్ద ఎత్తున ఆందోళన చేయడం జరిగిందన్నారు. దీంతో ప్రభుత్వ వెనక్కు తగ్గిందని, తొలగించిన గెస్ట్ లెక్చరర్స్‌ను తిరిగి శుక్రవారం నుంచి విధుల్లో చేరాలని ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వడం పట్ల కేవీపీఎస్ హర్షం వ్యక్తం చేస్తుందన్నారు.

మట్టి వినాయకులను పంపిణీ చేసిన వాసవి మా ఇల్లు



నవతెలంగాణ-సంగారెడ్డి

వాసవి మా ఇల్లు స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో సంగారెడ్డిలో శుక్రవారం ఐబి వద్ద వ్యవస్థాపక అధ్యక్షులు తోపాజి అనంత కిషన్ చేతుల మీదగా ఉచితంగా 5116 మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తోపాజి అనంత క్రిష్ణ మాట్లాడుతూ మట్టి గణపతినే పూజలు చేద్దాం పర్యావరణాన్ని కాపాడుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పుల్లారి ప్రకాష్ గుప్తా, ఉపాధ్యక్షులు, రాధాకిషన్, చీకోటి దయాకర్, కోశాధికారి తోపాజి హరీష్, నిర్వాహక కార్యదర్శి కటకం విజయ్ గుప్తా, తదితరులు పాల్గొన్నారు

నారాయణ ఉన్నత పాఠశాలలో గ్రాండ్ పేరెంట్స్ డే



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి నారాయణ ఉన్నత పాఠశాలలో గ్రాండ్ పేరెంట్స్ డే సెలబ్రేషన్‌ను శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విద్యార్థుల గ్రాండ్ పేరెంట్స్ నానమ్మ- తాతయ్య, అమ్మమ్మ-తాతయ్య లను ఆహ్వానించారు. పెద్ద సంఖ్యలో గ్రాండ్ పేరెంట్స్ హాజరయ్యారు. వారికి ఆటలు పోటీలు నిర్వహించారు. వారందరూ ఎంతో ఉత్సాహంగా ఆటలు ఆడారు. చిన్న కుటుంబం ఏర్పడుతూ వృద్ధులు నిరాదరణకు గురవుతున్న సందర్భంలో గ్రాండ్ పేరెంట్స్ సెలబ్రేషన్స్ నిర్వహించడం వారికి చాలా ఆనంద అనుభూతిని ఇచ్చింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిఎం. వేణుగోపాల్ రెడ్డి, ఏజీఎం వల్లి కుమార్, ఆర్ డి హెడ్ సంగీత, ప్రిన్సిపల్ లక్ష్మణ్, జెడ్ సి ఓ కనకరాజు, రాధిక, వనిత, ఏడి అశోక్ రాజ్, విపి లు తేజస్విని, శ్వేత ఉపాధ్యాయ బృందం విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇప్పుడు ప్రిన్సిపల్ లక్ష్మణ్ మాట్లాడుతూ యాంత్రికంగా మారుతున్న నేటి జీవన శైలిలో మనిషి ప్రేమ ఆప్యాయతలకు దూరం కావడం పేరెంట్స్ నిరాహారనకు గురి కావడం మంచిది కాదని వారిని ప్రేమగా చూసుకోవాలని నేటి తరానికి పెద్దల యొక్క అనుభవాలు ప్రేమ అవసరమని అన్నారు. కార్యక్రమంలో చివరగా ఆటల పోటీలలో గెలుపొందిన గ్రాండ్ పేరెంట్స్ కి ముఖ్యఅతిథిగా చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.

ఆపదలో ఉన్నవారికి సీఎంఆర్ఎఫ్ వరం లాంటిది

ఎమ్మెల్యే మాణిక్ రావు



నవతెలంగాణ జహీరాబాద్

ఆపదలో ఉన్నవారికి ముఖ్యమంత్రి సహాయనిధి వరం లాంటిదని ఎమ్మెల్యే మాణిక్ రావు అన్నారు. శుక్రవారం క్యాంపు కార్యాలయంలో ఝరాసంఘం మండలం సిద్దపూర్ గ్రామానికి చెందిన మొల్ల ముస్తఫాకి రూ.46,500, ఎల్గోయి గ్రామానికి చెందిన శారదకి రూ.34,000, పొట్పల్లి గ్రామానికి చెందిన నర్సింలు కి రూ.14,500 , ఝరాసంఘం గ్రామానికి చెందిన బస్సప్పకి రూ.60,000, మొత్తం రూ.1,55,000 విలువ గల చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకి మండల పార్టీ అధ్యక్షులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఝరాసంఘం పట్టణ అధ్యక్షులు ఏజాస్ బాబా, నాగన్న, సిద్దన్న పటేల్, బాబు మియా, సంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నష్టపోయిన పంటలను రికార్డు చేస్తున్నాం

ఏవో లావణ్య



నవతెలంగాణ జహీరాబాద్

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు జహీరాబాద్ మండలంలోని లోతట్టు ప్రాంతాల్లో ఉన్న పంట పొలాల్లో నష్టపోయిన పంటలను తిరిగి పరిశీలించి ఎప్పటికప్పుడు రికార్డులు నమోదు చేస్తున్నామని ఏవో లావణ్య తెలిపారు. హెూతి బి అర్జున్ నాయక్ తండ, చిరాకుపల్లి, సత్వార్ గ్రామాలలో మినుములు, పెసర్లు పంటలు బాగా నష్టపోయినట్లు తెలిపారు ప్రాథమిక అంచనా ప్రకారం 20 ఎకరాల్లో పంటలు నష్టపోయినట్లు తెలిపారు. ఇప్పటివరకు నష్టపోయిన పంటలన్నింటిని క్షేత్రస్థాయిలోకి వెళ్లి పరిశీలించి రికార్డులను నమోదు చేయడం జరుగుతుందన్నారు. హుగ్గెల్లి, రంజోల్, రాయిపల్లి డి, పస్తాపూర్, అల్గోల్, గిడికి హెూతి బి ప్రాంతాల్లో నారింజ కాలువల వెంబడి ఉన్న పంట పొలాల్లో పెద్ద మొత్తంలో నష్టం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు ప్రమోద్, వీరేందర్ తదితరులు పాల్గొన్నారు.

వసతి గృహాల్లో మెనూ ప్రకారం భోజనం పెట్టాలి

- క్రమం తప్పకుండా గురుకులాలు, వసతి గృహాలను తనిఖీ చేయాలి.
- రెసిడెన్షియల్ పాఠశాలలో వసతి గృహాల్లో పారిశుధ్య సమస్య లేకుండా చూడాలి.
- సిఎస్ఆర్ నిధులతో పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పనకు కృషి చేయాలి.
- సంక్షేమ శాఖలు, విద్యాశాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష.



నవతెలంగాణ-సంగారెడ్డి

జిల్లాస్థాయి అధికారులు క్రమం తప్పకుండా వసతి గృహాలను గురుకుల పాఠశాలలను తనిఖీ నిర్వహించాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. శుక్రవారం జిల్లాలోని బీసీ ,ఎస్సీ, ఎస్టీ , మైనార్టీ సంక్షేమ శాఖలు, విద్యాశాఖ అధికారులతో కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులను ఉద్దేశించి ఆమె మాట్లాడారు. సిఎస్ఆర్ నిధులతో చేపట్టే పనులు పరిశ్రమల యాజమాన్యంతో సమన్వయం చేసి ప్రతి పనులు అందించాలన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కావలసిన మౌలిక సదుపాయాలు అంగన్వాడీ కేంద్రాలకు అవసరమైన టాయిలెట్స్ నిర్మాణం పనులు వేగవంతం చేయాలి అన్నారు. జిల్లాలోని డిగ్రీ కళాశాలలో, పాలిటెక్నిక్ కళాశాలలో, జూనియర్ కళాశాలలో కాంపౌండ్ వాల్స్ నిర్మాణం పనులు పూర్తయిన కళాశాలలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాలన్నారు. జిల్లాలోని ఎస్సీ ఎస్టీ బీసీ సంక్షేమ వసతి గృహాలు, మైనార్టీ పాఠశాలలను జిల్లా అధికారులు క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించి, ఆయా వసతి గృహాలలో సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు . వసతి గృహాలను తనిఖీ చేసినప్పుడు విద్యార్థులతో కలిసి భోజనం చేయడంతో పాటు రాత్రి బస కార్యక్రమం నిర్వహించాలన్నారు. వసతి గృహాలలో కిచెన్ షెడ్లు, టాయిలెట్లు, పారిశుధ్య సమస్య తలెత్తకుండా నిర్వహణ లోపం తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. వసతి గృహాల్లో ప్రతిరోజు సాయంత్రం నిర్వహించే స్టడీ అవర్లో అధికారులు తనిఖీ చేయాలన్నారు.

మెనూ ప్రకారం భోజం వడ్డించాలి

వసతి గృహాలలో మెనూ ప్రకారం భోజనం అందించడం లేదని, కూరగాయలు లేని సాంబార్ వడ్డిస్తున్నారని తన దృష్టికి వచ్చిందన్నారు. మెనూ ప్రకారం భోజనం అందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలోని సాంఘిక సంక్షేమ వసతి గృహాలు మైనారిటీ పాఠశాలల్లో చేసిన వివిధ అభివృద్ధి పనులకు, మౌలిక వసతుల కల్పన చేసిన పనులను సంబంధించిన రికార్డులు వెంటనే సమర్పించాలని సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పనులు పూర్తి అయితే వెంటనే సంబంధిత కాంట్రాక్టర్లకు బిల్లులు అందజేయాలని సూచించారు. కాంట్రాక్టర్లకు సకాలంలో బిల్లులు చెల్లిస్తేనే పనులు చేయడానికి ముందుకు వస్తారన్నారు. సిఎస్ఆర్ నిధులతో , అమ్మ ఆదర్శ పాఠశాల నిధులతో నాణ్యతతో కూడిన పనులు చేయించాలన్నారు. పాఠశాలల్లో ఉపాధ్యాయులు సమయం పాలన పాటించాలన్నారు. ఉచిత విద్యుత్ కావలసిన పాఠశాలల వివరాలు విద్యుత్ శాఖకు అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, ట్రైనీ కలెక్టర్ మనోజ్, బీసీ సంక్షేమ అధికారి జగదీష్ ,సాంఘిక సంక్షేమ శాఖ అధికారి అఖిలేష్ రెడ్డి ,జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి దేవుజా, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు , బిసి సంక్షేమాధికారి జగదీష్ , సిపిఓ బాలశౌరి, ఈఈ డబ్ల్యూ ఐ డి సి శ్రీనివాస్ రెడ్డి వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

శాంతియుతంగా ఉద్యమాలు చేసుకోవాలి





రైతులు సహకరించాలి

నవతెలంగాణ-న్యాల్‌కల్

రైతులు శాంతియుతంగా ఉద్యమాలు చేసుకోవాలని డీఎస్పీ రామ్మోమన్ రెడ్డి సూచించారు. జహీరాబాద్ డిఎస్పి రామ్మోహన్ రెడ్డి జహీరాబాద్ రూరల్ సిఐ జక్కుల హనుమంతు డప్పూర్ గ్రామంలో ఫార్మాసిటీ భూ నిర్వాసితులు, గ్రామస్తులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో డీఎస్పీ, సీఐలు మాట్లాడుతూ ఫార్మాసిటీ కంపెనీ భూ సేకరణకు వ్యతిరేకిస్తున్న రైతులు శాంతియుతంగా ఉద్యమాలు చేసుకోవాలని సూచించారు. పోలీసులు రైతులకు సహకరిస్తామన్నారు. ఫార్మాసిటీ భూ నిర్వాసితులు సమస్య విన్నవించేందుకు జిల్లా కలెక్టర్ ఎస్పీతో మాట్లాడించేందుకు రైతుల తరఫున పూర్తి సహకారం ఉంటుందని డీఎస్పీ హామీ ఇచ్చారు డిఎస్పికి పలువురు రైతులు విన్నవిస్తూ డప్పూర్, మల్గి, వడ్డీ , పెద్ద సంఖ్యలో భూ బాధితులు మహిళలు పాల్గొన్నారు పేద రైతుల భూములు కోల్పోతే పరిస్థితి ఏమవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఫార్మాసిటీకి భూములు ఇవ్వలేమన్నారు. కష్టపడి పండించే అంతర పంటగా మూడు పంటలు పండే భూములను సాగు చేస్తున్నామని రైతన్నలు తెలిపారు. ఫార్మసిటీ నెలకొల్పొద్దని రైతులు డీఎస్పీ, సీఐ, స్థానిక పోలీసులతో విన్నవించుకున్నారు. ఫార్మాసిటీతో ఇబ్బందులకు గురవుతున్నామని రైతులు తెలిపారు. చెరువుల నీటితోనే పంటలు సాగు చేసుకొని బతుకుతున్నామని రైతులు పోలీసుల ముందు విన్నవించుకున్నారు ఫార్మాసిటీ భూసేకరణ చుట్టుపక్క గ్రామాలతో కర్ణాటక సరిహద్దు కాలుష్యమయమవుతుందని రైతులు తెలిపారు. తరతరాల నుంచి వ్యవసాయంపై జీవితాలు ఆధారపడి ఉన్నాయని ఫార్మసిటితో రైతులకు నష్టం కలుగుతుందని పోలీసులకు తమ మొర విన్నవించి డిఎస్పికి రైతులు వినతిపత్రం ఇచ్చారు. భూ నిర్వాసితులు నాయకులు మున్నూరు రవీందర్ , సుభాష్ సేట్ , శివరాజ్ , రవికుమార్ , కిరణ్ గౌడ్ , అరుణ్ గౌడ్, ఎల్లారెడ్డి, విష్ణు, రవి గౌడ్, ఓంకార్, పలువురు రైతులు మహిళలు పాల్గొన్నారు ..

కాంట్రాక్ట్ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

- 30వ తేదీ వరకు కాంట్రాక్ట్ కార్మికులపై క్యాంపియన్
- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు వి ప్రవీణ్ కుమార్



నవతెలంగాణ-సదాశివపేట

ప్రైవేట్ సంస్థలలో పరిశ్రమలలో పనిచేస్తున్న కాంట్రాక్టు క్యాజువల్ కార్మికులను తక్షణమే పర్మినెంట్ చేయాలని వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని, కార్మికులకు అందరికీ చట్టపరమైన సౌకర్యాలు కల్పించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ప్రవీణ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం సదాశివపేట సీఐటీయూ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ప్రవీణ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ 30వ తేదీ వరకు కాంట్రాక్ట్ కార్మికుల వారి సమస్యల పరిష్కారం కోసం క్యాంపియన్ నిర్వహిస్తున్నామన్నారు. అనేక ప్రైవేట్ సంస్థలలో పరిశ్రమల్లో కాంట్రాక్టు క్యాజువల్ కార్మికులతో వెట్టి చాకిరి చేయించుకుంటున్న పరిస్థితి ఉందన్నారు, 15,20 సంవత్సరాలుగా పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు ఉద్యోగ భద్రత లేదన్నారు. సెక్యూర్, ప్రిన్స్ పైప్స్ పరిశ్రమలో 12 గంటల కార్మికులతో వెట్టి చాకిరీ చేసుకుంటున్న పరిస్థితి ఉందన్నారు. పనికి తగ్గ వేతనం కూడా రావడం లేదన్నారు. వేతనాలు పెంచాలని యజమాన్యాలకు అడిగితే మరుసటి రోజు నుంచి డ్యూటీ నుంచి తొలగిస్తున్నారన్నారు. అనేక పరిశ్రమలో చట్టపరమైన సౌకర్యాలు అమలు జరగడం లేదు. మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతనాలు సంవత్సరాలు గడుస్తున్నా వేతనాలు పెంచుతున్నట్టు జీవోలు విడుదల చేయడం లేదన్నారు. ఈ నేపథ్యంలో ఈ నెల మొత్తం కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలపైన సర్వేలు నిర్వహించి సమస్యలపైన ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కార్మికులందరూ అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు నీలం మల్లేశం, ఎన్ శ్రీనివాస్ , రవికుమార్ నాగరాజు శ్రీనివాస్, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

28న జరిగే లోక్ అదాలత్‌ను ఉపయోగించుకోవాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

పోలీసు అధికారులు ఎక్సైజ్ అధికారులతో ఈనెల 28 నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జీ.భవాని చంద్ర కోరారు. జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఉత్తర్వుల ప్రకారం రాష్ట్ర సేవా న్యాయ అధికార సంస్థ ఆదేశాలకనుగుణంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్ జీ.భవాని చంద్ర అధ్యక్షతన శుక్రవారం సంగారెడ్డి జిల్లా కోర్టు ప్రాంగణంలో సమన్వయ సమావేశం నిర్వహించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.రమేష్ ఆధ్వర్యంలో ఈనెల 28న లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా ప్రధాన న్యాయమూర్తి జీ. భవాని చంద్ర మాట్లాడుతూ జిల్లా పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్లో కేసులు పెండింగ్లో ఎన్ని ఉన్నాయో కనుక్కొని వాటిలో ఎన్ని కేసులు పరిష్కారం చేస్తారో పోలీస్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అన్ని క్రిమినల్ కాంపౌండబుల్ కేసులు త్వరితగతిన పరిష్కరించి కక్షిదారులకు సత్వర న్యాయం అందించాలని కోరారు. ఎక్కువ సంఖ్యలో కేసులు పరిష్కరించి ఈనెల 28వ తేదీన నిర్వహించే జాతీయ లోక్‌అదాలత్‌లను విజయవంతం చేయాలని తెలిపారు. మొదటి అదనపు జిల్లా జడ్జ్ కే. జయంతి మాట్లాడుతూ పోలీస్ అధికారులు కక్షిదారులకు కేసులు పరిష్కరించి న్యాయ సహాయం చేయాలని తెలిపారు. ఈ సమావేశం లో మూడవ అదనపు జిల్లా జడ్జ్ సునీత రవీందర్ రెడ్డి, సీనియర్ సివిల్ జడ్జ్ ఎం. రాధాకృష్ణ చౌహన్, అడిషనల్ పోలీస్ సూపరెంట్ సంజీవరావు, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ పి. లక్ష్మణ చారి, అదనపు ప్రథమ శ్రేణి జడ్జ్ శాలిని, ఎక్సైజ్ కోర్టు జడ్జ్ తేజశ్రీ, బార్ ప్రెసిడెంట్ విష్ణువర్ధన్ రెడ్డి, ఎక్సైజ్ సూపరెంట్ మానెమ్మ, సంగారెడ్డి, పటాన్చెరు డిఎస్పీలు, కోర్టు కానిస్టేబుల్స్, ఎక్సైజ్ సిబ్బంది కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అనుమతులు లేని పలు క్లినిక్‌లలో తనిఖీలు

పలు డయాగ్నస్టిక్స్, క్లినిక్ సెంటర్ల సీజ్
అనుమతులు లేకుండా నిర్వహిస్తే కఠిన చర్యలు
జిల్లా ఉప వైద్యాధికారి నాగ నిర్మల



నవతెలంగాణ-పటాన్ చెరు

అనుమతులు లేని పలు క్లినిక్‌లు, డయాగ్నస్టిక్స్ సెంటర్లపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కొరడ ఝులిపించింది. పటాన్‌చెరు పట్టణంతోపాటు మండలంలోని పలు గ్రామాలలో జిల్లా ఉప వైద్యాధికారి నాగ నిర్మల ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న పలు క్లినిక్‌లు, డయాగ్నస్టిక్స్ సెంటర్లను సీజ్ చేశారు. పట్టణంలోని అపోలో డయాగ్నస్టిక్స్ సెంటర్ ఎలాంటి అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న డయాగ్నస్టిక్స్‌ను సీజ్ చేయడంతో పాటు రూ.5 వేల జరిమానా విధించడం జరిగింది. అనుమతి తీసుకోకుండా ఇంద్రేశం నుంచి పటాన్‌చెరుకు మార్చిన ట్రైడెంట్ డెంటల్ క్లినిక్‌కు రూ. 5 వేల జరిమానా, పట్టణంలోని మార్కెట్ రోడ్ లో డిఎం ఎస్ పట్టాతో ఎంబిబిఎస్ వ్రాసుకుని నడిపిస్తున్న ఇందిరా ఆసుపత్రిని సీజ్ చేయడం జరిగింది. ముత్తంగిలో సింధు క్లినిక్ తో ఆర్.ఎం.పి హరీష్ బెడ్స్ వేసి నడుపుతున్న క్లినిక్‌ను సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో అనుమతి లేకుండా మెడికల్ ప్రైవేటు ఇన్స్టిట్యూషన్స్ అల్లోపతి, ఆయుర్వేదిక్ క్లినిక్‌లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో అనుమతి కొరకు దరఖాస్తు చేసుకోవాలని, ఎలాంటి అనుమతులు లేకుండా నిర్వహిస్తే వాటిపై క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ ఆక్ట్ ప్రకారం చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్ఏ రాజేందర్ రెడ్డి. సీనియర్ అసిస్టెంట్ రవి తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు శాశ్వత పరిష్కారం చూపాలి

నీలం మధు ముదిరాజ్
అధికారులతో కలిసి ముంపు కాలనీలలో పరిశీలన
జేసీబీల సహాయంతో కొనసాగుతున్న వరద నీరు తొలగింపు



నవ తెలంగాణ-పటాన్ చెరు

గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ఎగువ ఉన్న ముత్తంగి, ఇస్నాపూర్ చెరువుల నుంచి అలుగులు పారుతుండడంతో వరద నీరంతా రోడ్లపై చేరి చిట్కుల్ గ్రామ పంచాయతీ పరిధిలోని పలు కాలనీలు జలమయమయ్యాయి. కాలనీలలో నాళాలు, డ్రైనేజీలు పొంగిపొర్లు తుండడం, మోకాళ్లలోతు నీళ్లు నిలవటంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మరికొందరు పైనుంచి వచ్చే నీళ్లలో చేపలు రావడంతో పట్టుకుంటూ న్నారు. శుక్రవారం తహసిల్దార్ రంగారావు, ఇన్చార్జి ఎంపీవో హరిశంకర్ గౌడ్, కార్యదర్శి కవితతో కలిసి నీలం మధు ముదిరాజ్ రాధమ్మ కాలనీ, నాగార్జున కాలనీ, పార్థసారథి కాలనీలను పరిశీలించారు. హైవే రోడ్ వెంబడి ఉన్న వరద కాలువలు కనుమరు కావడంతో అలుగు నుంచి వచ్చే నీరంత భారీగా ఖాళీ ప్లాట్ లలో రోడ్లపై నిలిచి రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్న విషయాన్ని స్థానికులు వారి దృష్టికి తీసుకు వచ్చారు.ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ రోడ్లపై నిలిచిన నీటిని వెంటనే తొలగించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. భవిష్యత్తులో చిట్కుల్‌లోని కాలనీలు వరద ముంపు బారిన పడకుండా శాశ్వత పరిష్కారం కనుక్కోవాలని సూచించారు. అలుగులో నుంచి వచ్చే వరద నీరు నక్క వాగులోకి చేరేలా ఓపెన్ డ్రైనేజీ నిర్మించే విషయాన్ని పరిశీలించాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. నీటి సమస్య పరిష్కారానికి డీపీఆర్ మరియు ప్రతిపాదనలు రూపొందించి పంపితే ప్రభుత్వం నుంచి నిధులు రప్పించే బాధ్యత తాను తీసుకుంటానని భరోసా ఇచ్చారు.ఈ సమస్య భవిష్యత్తులో పునరావృత్తం కాకుండా ఉండడానికి కావలసిన అన్ని జాగ్రత్తలు తీసుకొని సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు.

కాంట్రాక్టు, క్యాజువల్ కార్మికుల సమస్యలపై దేశవ్యాప్త ఉద్యమం

- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జే మల్లికార్జున్
- కనీస వేతనం 26 వేలు ఇవ్వాలి
- ఈఎస్ఐ, పిఎఫ్, బోనస్ అమలు చేయాలి



నవ తెలంగాణ-పటాన్‌చెరు

కాంట్రాక్టు క్యాజువల్ కార్మికుల సమస్యలపై దేశవ్యాప్త ఉద్యమం చేపట్టనున్నట్లు సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జే మల్లికార్జున్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని శ్రామిక్ భవన్‌లో జరిగిన సమావేశంలో మల్లికార్జున్ మాట్లాడుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో సెప్టెంబర్ నెల అంతా కాంట్రాక్టు, క్యాజువల్ ఫిక్సడ్ అన్ని రకాల కార్మికుల సమస్యలపైన దేశవ్యాప్తంగా ఉద్యమం చేపడుతున్నట్లు తెలిపారు. కనీస వేతనం రూ.26 వేలకు పెంచాలని, కార్మికులందరికీ ఈఎస్ఐ,పీఎఫ్, బోనస్, యూనిఫాం, సెలవులు అమలు చేయాలని డిమాండ్ చేశారు. యజమానులు, అనేక సంస్థల వాళ్ళు కూడా ఏ ఒక్కటి కూడా అమలు చేయట్లేదన్నారు. చట్టాలను అమలు చేయకుండా దోపిడీ చేస్తున్నారని తెలిపారు. ఈ పోరాటంలో కాంట్రాక్టు, క్యాజువల్, ఫిక్స్ డ్ అన్ని రకాల కార్మికులు పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు అధ్యక్షులు డి మల్లేష్, జిల్లా కోశాధికారి కె రాజయ్య, పాండురంగారెడ్డి, శాంతకుమార్, రామకృష్ణ, సంతోష్, చక్రధర్ తదితరులు పాల్గొన్నారు.

బైక్ పై వెంబడించి దొంగతనం

నవతెలంగాణ-న్యాల్ కల్

పట్టపగలే బైక్ పై వెంబడించి దొంగతనం చేసిన ఘటన ఖలీల్ పూర్ గ్రామ శివారులో చోటుచేసుకుంది. హద్నూర్ పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం జహిరాబాద్ నుంచి రేజింతల్ గ్రామానికి సంగన్న రుక్మిణిలు బంధువుల ఇంటికి బైక్ పై వస్తుండగా గుర్తుతెలియని వ్యక్తులు ఖలీల్ పూర్ శివారులో పల్సర్ బైక్‌పై వెంబడించి రుక్మిణి మెడలో మూడున్నర తులాల బంగారం పుస్తెలతాడును దొంగిలించారు. కురుసంగం సంగన్న ఫిర్యాదు మేరకు గుర్తుతెలియని వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు జహీరాబాద్ రూరల్ సీఐ జక్కుల హనుమంత్ తెలిపారు .

గురునాథ్‌కు ఘన నివాళి

ట్రేడ్ యూనియన్ ఏర్పాటులో కీలక పాత్ర
సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు



నవతెలంగాణ-నారాయణఖేడ్ రూరల్

నారాయణఖేడ్ పట్టణానికి చెందిన గురునాథ్ మరణం పట్ల సీపీఐ(ఎం) ప్రగాఢ సానుభూతి తెలిపింది. గురునాథ్ ఫోటోకు పూలమాలవేసి నివాళులర్పించారు.గురునాథ్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ట్రేడ్ యూనియన్ ఏర్పాటులో అంగన్వాడి యూనియన్ పిలుపులు అమలు చేయడానికి సైకిల్ మీద వెళ్లి మండలాలు, గ్రామాలు తిరిగి యూనియన్ ఏర్పాటుకు కీలకంగా పనిచేయడం జరిగిందన్నారు. ట్రేడ్ యూనియన్ ప్రారంభ అధ్యక్షులుగా గురునాథ్ భార్య నాగేశ్వరి కృషి చేశారన్నారు. ఆమె వెన్నంటే ఉండి గురునాథ్ కృషి చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మాజీ జిల్లా అధ్యక్షులు అతిమేల మాణిక్యం, వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి నరసింహులు, పిఎన్ఎం అధ్యక్షులు నాగభూషణం, నవ తెలంగాణ స్టాఫ్ రిపోర్టర్ కృష్ణ, సీఐటీయూ ఏరియా కార్యదర్శి నల్లవల్లి రమేష్, ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ నాయకులు సతీష్ శ్రీనివాస్, సీఐటీయూ నాయకులు అనురాధ తదితరులు పాల్గొన్నారు..

సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ సంగారెడ్డి నియోజకవర్గానికి చెందిన నాలుగు మండలాలు, రెండు మున్సిపాలిటీల బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను శుక్రవారం సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా చింతా ప్రభాకర్ మాట్లాడుతూ నాలుగు మండలాలు రెండు పట్టణాలకు చెందిన 60 మంది లబ్ధిదారులకు రూ.1698500 విలువ చేసే చెక్కులను అందజేసినట్లు తెలిపారు. ఎలాంటి పైరవీరు లేకుండా దరఖాస్తు చేసుకునేవారు నేరుగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అన్ని పత్రాలు అందజేస్తే సాధ్యమైనంతవరకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందేలా తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సిడిసి చైర్మన్ లు కాసాల బుచ్చిరెడ్డి , విజేందర్ రెడ్డి , డాక్టర్ శ్రీహరి , పట్టణ అధ్యక్షులు ఆర్ వెంకటేశ్వర్లు , కార్యదర్శి నర్సింలు , మండల పార్టీ అధ్యక్షులు , చక్రపాణి , మధుసూదన్ రెడ్డి ,విటల్ , గోవర్ధన్ రెడ్డి ,నగేష్ ,శ్రీధర్ రెడ్డి ,జలంధర్, శ్రావణ్ రెడ్డి పాల్గొన్నారు.

సిరిపురంలో సర్వే నిర్వహించిన సుజుకి ఇన్నోవేషన్ సంస్థ



నవతెలంగాణ-హత్నూర:

మండల పరిధిలోని సిరిపుర గ్రామంలో సుజుకి ఇన్నోవేషన్ సంస్థ సభ్యులు శుక్రవారం గ్రామంలోని రైతులను ప్రభుత్వ పాఠశాలను హెల్త్ సెంటర్ పోస్ట్ ఆఫీస్‌లను సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా సుజుకి ఇన్నోవేషన్ సంస్థ సభ్యులు రమ్యదేవి, రఘువంశీ, లు మాట్లాడుతూ గ్రామంలోని రైతులు ఏ పంటలు వేస్తారు విత్తనాలు ఎక్కడినుంచి తెస్తారు ఏ మోతాదులో వాడుతారు గ్రామంలో ఉన్న విద్యాసంస్థలు ఏ విధంగా నడుస్తున్నాయని, బిల్డింగు సక్రమంగా ఉన్నాయా లేవా అని గ్రామంలో హెల్త్ సెంటర్ సక్రమంగా పనిచేస్తుందా అని గ్రామస్తులు అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో ఉన్నటి రైతులు ఒకే పంట కాకుండా పంట మార్పిడి చేస్తూ ఇతర పంటలు వేస్తే అధిక లాభాలు పొందవచ్చని వారు సూచించారు. అనంతరం సంస్థ నిర్మించిన పాఠశాల అదనపు గదుల భవనాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మచ్చ నరేందర్, పంచాయతీ కార్యదర్శి సుదర్శన్ రెడ్డి, రైతులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

వినాయక చవితి శుభాకాంక్షలు

- 17వ వార్డ్ కౌన్సిలర్ ఆకుల చిట్టిబాబు



నవతెలంగాణ-జోగిపేట

వినాయక చవితి పండగ సందర్భంగా అందోల్ జోగిపేట మున్సిపల్ 17వ వార్డు కౌన్సిలర్ ఆకుల చిట్టిబాబు ప్రజలకు వినాయక పండగ శుభాకాంక్షలు తెలియజేశారు. శుక్రవారం ఆయన నవ తెలంగాణతో మాట్లాడారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మట్టి వినాయకులను పూజించాలని ఆయన సూచించారు. భక్తిశ్రద్ధలతో పండగను జరుపుకోవాలన్నారు. సిద్ధి వినాయక కృపతో విఘ్నాలు అన్ని తొలగి, ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ప్రజలు వినాయక ఉత్సవాలను ఆనందోత్సవాలతో, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఆయన సూచించారు.

సాయి కృష్ణవేణి పాఠశాలలో మట్టి వినాయకుల పంపిణీ



నవతెలంగాణ-జోగిపేట

వినాయక పండగ పురస్కరించుకొని శుక్రవారం పాఠశాల కరస్పాండెంట్ ఎన్. నాగరాజు ఆధ్వర్యంలో పట్టణంలోని సాయి కృష్ణవేణి పాఠశాలలో ఉపాధ్యాయులకు మట్టి వినాయకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరంలాగే ఈ సంవత్సరం కూడా ప్రతి ఒక్కరూ వినాయక పండగను ప్రశాంతంగా జరుపుకోవాలని ఆయన సూచించారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్లాస్టిక్ ఆఫ్ ప్యారిస్ వినాయక విగ్రహాలను పక్కనపెట్టి మట్టి వినాయకులను పూజించాలని ఆయన సూచించారు. మట్టి వినాయకులే మేలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ వెంకటేశం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వరద బాధితులకు మాజీ ప్రోటన్ చైర్మన్ విరాళం



నవతెలంగాణ-రామచంద్రాపురం

రెండు తెలుగు రాష్ట్రాల్లో సంభవించిన వరదలకు మాజీ ప్రొటమ్ చైర్మన్ వి.భూపాల్ రెడ్డి తనవంతుగా సహాయ సహకారాలు అందించారు. శుక్రవారం రామచంద్రాపురం పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో భూపాల్ రెడ్డి మాట్లాడుతూ వరద బాధితులను ఆదుకునే నిమిత్తం తనవంతుగా ఒక్కో రాష్ట్రానికి లక్ష చొప్పున మొత్తం రూ.2 లక్షల చెక్కును అందజేస్తున్నట్లు ప్రకటించారు. ఈ విపత్కర పరిస్థితుల్లో బాధితులకు చేయూతనిచ్చేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కోరారు. రెండు రాష్ట్రాల సీఎం రిలీఫ్ ఫండ్స్‌కు సంబంధించి అకౌంట్‌కు ట్రాన్స్ఫర్ చేయడం జరుగుతుందన్నారు. వారితో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఆదర్శ్ రెడ్డి, సీనియర్ నాయకులు కుమార్ గౌడ్, బిఆర్ఎస్వి కోఆర్డినేటర్ తొంట కృష్ణ కాంత్, మైనారిటీ నాయకులు అజీముద్దీన్ , గౌస్, విష్ణు వర్ధన్ రెడ్డి, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఏరియా ఆసుపత్రిని తనిఖీ చేసిన ఆర్డిఓ



నవతెలంగాణ-జోగిపేట

జోగిపేట ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని జోగిపేట ఆర్డిఓ పాండు ఆకస్మికంగా తనిఖీ చేశారు. జోగిపేట మున్సిపల్ కమిషనర్ తిరుపతితో కలిసి ఆయన ఆసుపత్రిలోని పలు వార్డులను పరిశీలించారు. ఆసుపత్రి ఇన్చార్జి సూపరిడెంట్ సౌజన్యతో డాక్టర్లు, రికార్డులు, ఇతర వివరాలను అడిగి తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధులు వస్తున్నందున వైద్య సేవల్లో ఎలాంటి నిర్లక్ష్యం చేయకూడదన్నారు. ఆయన వెంట మున్సిపల్ ఎస్సై వినయ్ కుమార్, నారాయణ తదితరులు ఉన్నారు.

పిడుగు పడి మృత్యువాతకు గురైన ఎద్దు



నవతెలంగాణ-సిర్గాపూర్

సిర్గాపూర్ మండలం ఉజ్జంపాడుకి చెందిన రైతు కిషన్ రాథోడ్‌కు చెందిన ఎద్దు పిడుగు పడి మృత్యువాతకు గురైంది. నష్టం జరిగిన రైతుకు ప్రభుత్వం ఆదుకోవాలని ఉజ్జంపాడు గ్రామ మాజీ సర్పంచ్ శ్రీమతి. శోభావతి శేరికార్ కోరారు

బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ



నవతెలంగాణ-సంగారెడ్డి

వినాయక చవితి సందర్భంగా సంగారెడ్డి బార్ అసోసియేషన్‌లో బార్ అసోసియేషన్ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ పర్యావరణాన్ని రక్షించడానికి అందరూ మట్టి విగ్రహాలను పూజించాలని ప్రతి ఒక్కరూ సంప్రదాయబద్ధంగా వినాయక చవితి పండుగను జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు న్యాయవాదులు పాల్గొన్నారు.

భక్తి భావనతో విగ్రహ ప్రతిష్టాపన



నవతెలంగాణ-న్యాల్ కల్

మామిడిగి గ్రామంలో హేమారెడ్డి మల్లమ్మ టెంపుల్ విగ్రహ ప్రతిష్టాపన, టెంపుల్ నిర్మాణం గ్రామస్తులు ఆధ్వర్యంలో పండుగ వాతావరణంలో గ్రామ భక్తులు యజ్ఞ పూజలు విగ్రహ ప్రతిష్ట భక్తిశ్రద్ధలతో చేశారు. నూతన హేమరెడ్డి మల్లమ్మ శిఖర ప్రతిష్టాపనలో పాల్గొని పలువురు నాయకులు దర్శించుకున్నారు. వారిని శాలువా పూలమాలతో సత్కరించారు. అనంతరం శ్రావణమాసం ముగింపుతో హనుమాన్ మందిర ఆలయం నందు గ్రామస్తులు భక్తుల అన్నదాన ప్రసాదాలు పంపిణీ చేశారు కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, తిరుపతి రెడ్డి, బలవంత్ రెడ్డి, గ్రామస్తులు రాజిరెడ్డి , సంజీవరెడ్డి , తుకా రెడ్డి , మాణిక్ రెడ్డి , తదితరులు ఉన్నారు.

జిట్టా మరణం తీరని లోటు



నవతెలంగాణ-జిన్నారం

యువజన సంఘాల బలోపేతం కోసం గ్రామ గ్రామాన యువశక్తిని తట్టి లేపుతూ సామాజిక సేవా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించిన రాష్ట్ర యువజన సంఘాల నేత జిట్టా బాలకృష్ణారెడ్డి మరణం యువతకు తీరని లోటని నిఖిల్ కోయితారా జాతీయ అవార్డు గ్రహీత రాష్ట్ర యువజన నేత జిన్నారం వెంకటేశం గౌడ్ అన్నారు. జిట్టా బాలకృష్ణారెడ్డి మృతి పట్ల తీవ్ర. ఆయన దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. జిన్నారం మండలంలో యువజన సంఘాల కార్యకలాపాల్లో జిట్టా బాలకృష్ణారెడ్డి తో కలిసి పనిచేసిన సందర్భాలను ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు. యువశక్తిని అన్ని రంగాల్లో ఇతోధికంగా ప్రోత్సహించేందుకు జిట్టా బాలకృష్ణారెడ్డి ఎప్పుడూ ముందుండేవారని వెంకటేశం గౌడ్ గుర్తు చేశారు.

మట్టి గణపతిని పూజిద్దాం



నవతెలంగాణ -సదాశివపేట

సదాశివపేట పట్టణంలో పురపాలక సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఉచితంగా మట్టి గణపతులను పంపిణీ చేశారు. స్థానిక ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పాల్గొని ప్రజలకు మట్టి గణపతుల విగ్రహాలను అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి చింత ప్రభాకర్ మాట్లాడుతూ పర్యావరణానికి హాని కలగకుండా ఉండాలంటే మట్టి గణపతి పూజించాలని ప్రతి ఇంట్లో, గణపతి మండపాలలో మట్టి గణపతిలను పూజించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ అపర్ణ శివరాజ్ పాటిల్, మున్సిపల్ కమిషనర్ ఉమా, మున్సిపల్ వైస్ చైర్మన్ చింత గోపాల్, మున్సిపల్ కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగడానికి వీలులేదు



నవతెలంగాణ-సంగారెడ్డి

వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగడానికి వీలులేదని జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ అన్నారు. వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ మాట్లాడుతూ యస్.హెచ్.ఒ.లు ప్రతి మండపాన్ని ప్రత్యక్షంగా సందర్శించాలని, అక్కడ మండపాల వద్ద భద్రతాపరమైన ఏర్పాట్ల గురించి పరిశీలించాలన్నారు. వినాయక ప్రతిష్ఠాపనకై ఏర్పాటు చేసే మండప నిర్మాణం రోడ్లపై చేపట్టకుండా, జనజీవనానికి ఇబ్బంది లేకుండా ఉండాలన్నారు. భద్రత దృష్ట్యా ప్రతి మండపం వద్ద సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకునే విధంగా చూడాలన్నారు. ఎట్టి పరిస్థితులలోనూ డి.జె. కు అనుమతించకూడన్నారు. ఎవరైన డి.జె. ఏర్పాటు చేస్తే మండప నిర్వాహకులపై, డి.జె యాజమానులపై చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలని సూచించారు. మండప ఏర్పాట్లకు సంభందించి ప్రతి ఒక్కరూ ఆన్లైన్ రిజిస్ట్రేషన్ ద్వారా పోలీసు అనుమతి తీసుకునేలా చూడాలని, మండపాల వద్ద మైకులు, స్పీకర్లను తక్కువ సౌండ్ తో, రాత్రి 10 గంటల వరకు మాత్రమే వినియోగించేలా సూచించాలన్నారు. నిమజ్జనం రోజు చెరువుల వద్ద గజ ఈతగాళ్లను అందుబాటులో ఉండే విధంగా సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకోవాలన్నారు. జిల్లా ప్రజలకు, సిబ్బందికి వినాయక చవితి పండగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎ. సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

శరణ్ కెమికల్‌ని సందర్శించిన గీతం విద్యార్థులు



నవతెలంగాణ-పటాన్‌చెరు

గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ విద్యార్థులు హైదరాబాద్‌లోని ఒక బహుళజాతి ఫార్మాస్యూటికల్ కంపెనీ శరణ్ కెమికల్ టెక్నాలజీలో పరిశోధన- అభివృద్ధి (ఆర్ అండ్ డీ), అనలిటికల్ రీసెర్స్ అండ్ డెవలప్మెంట్ (ఏఆర్ అండ్ డీ) సౌకర్యాలను సందర్శించారు. పరిశ్రమల గురించి, ఔషధ కార్యకలాపాలపై లోతైన అవగాహనను కల్పించడానికి గీతం ఈ పర్యటనను ఏర్పాటు చేసింది. ఈ సందర్శన సమయంలో విద్యార్థులు శరణ్ కెమికల్ టెక్నాలజీలోని పరిశ్రమ నిపుణులతో సంభాషించారు. వివిధ ల్యాబ్ లు, ఉత్పత్తి యూనిట్లు, నాణ్యత నియంత్రణ విధానాలు, పరిశోధన-అభివృద్ధి కార్యకలాపాల పనితీరుతో సహా ఔషధ పరిశ్రమపై ఒక అవగాహనకు వచ్చారు. తమకున్న సందేహాలను అడిగి నివృత్తి చేసుకుంటూ పరిశ్రమ పనితీరును బేరీజు వేసుకున్నారు. ఇటువంటి విద్యా సంబంధ పర్యటనలు తనుకు ఎంతో ఉపకరిస్తున్నాయని. విద్యార్థులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ పారిశ్రామిక సందర్శనను ఫార్మసీ అధ్యాపకులు డాక్టర్ గూడి శ్రీకాంత్, డాక్టర్ ప్రియాసింగ్ సమన్వయం చేశారు. ఇది విద్యార్థులకు మంచి అనుభవాన్ని అందిస్తుందని వారు అభిప్రాయపడ్డారు.

ప్రకృతి హితమే పండగల పరమార్థం

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- పట్టణంలో మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ



నవతెలంగాణ-పటాన్ చెరు

హిందూ సంప్రదాయంలో ప్రతి పండుగ వెనుక ఒక పరమార్థం దాగి ఉందని, వినాయక చవితి సందర్భంగా ప్రతి ఒక్కరూ పర్యావరణ సహిత మట్టి వినాయక ప్రతిమలను పూజించాలని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కోరారు. వినాయక చవితిని పురస్కరించుకొని జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో పటాన్ చెరు పట్టణంలోని గాంధీ పార్క్ వద్ద ఉచితంగా మట్టి వినాయక ప్రతిమలను పంపిణీలో ఎమ్మెల్యే పాల్గొని ప్రజలకు ప్రతిమలను పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమల అంశంపై ప్రజలకు అవగాహన కల్పించారు. రసాయనలతో కూడిన ప్రతిమలను చెరువులలో నిమజ్జనం చేయడం మూలంగా జంతుజాలం చనిపోవడంతో పాటు, నీటి కాలుష్యం ఏర్పడుతుందన్నారు. జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ప్రజలందరికీ ఉచితంగా మట్టి వినాయకులు పంపిణీ చేయడం జరుగుతుందని, మూడు డివిజన్ల పరిధిలో 7500 వినాయక ప్రతిమలను ప్రజలకు అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పటాన్‌చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సురేష్, అఫ్జల్, వెంకటేష్, పట్టణ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

- మినీ ఫంక్షన్ హాల్ ప్రారంభం



నవతెలంగాణ-రామచంద్రాపురం:

ప్రతి ఒక్కరూ పర్యావరణసహిత మట్టి వినాయక ప్రతిమలను పూజించాలని పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కోరారు. వినాయక చవితి పర్వదినం పురస్కరించుకొని భారతీ నగర్ డివిజన్లో జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మట్టి వినాయక ప్రతిమల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం బిడిఎల్ కాలనీలో నూతనంగా నిర్మించిన మినీ ఫంక్షన్ హాల్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ అంజయ్య, సీనియర్ నాయకులు ఆదర్శ్ రెడ్డి, పరమేష్ యాదవ్, ఐలేష్, జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సురేష్, తదితరులు పాల్గొన్నారు.

మట్టి వినాయక ప్రతిమల ఉచిత పంపిణి

- బొంతపల్లి మెట్రో కెమ్ పరిశ్రమ యాజమాన్యం



నవతెలంగాణ-గుమ్మడిదల:

మట్టి వినాయక ప్రతిమలను ప్రతి ఇంట్లో ఏర్పాటు చేసుకొని పూజలు చేసుకోవాలని గుమ్మడిదల మండల పరిధిలోని బొంతపల్లి గ్రామంలో గల మెట్రో కెమ్ పరిశ్రమ యాజమాన్యం ఉచితంగా శుక్రవారం మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పరిశ్రమ ప్రతినిధులు స్వామి నాయుడు, శ్రీరామ్ మాట్లాడుతూ సమాజంలో కలుషిత వాతావరణానికి తావివ్వకుండా ప్రతి ఒక్కరూ ప్రతి ఇంట్లో మట్టి వినాయక ప్రతిమలను ఏర్పరచుకొని నవరాత్రులు పూజించుకోవాలని సూచించారు కెమికల్స్ రసాయన వివిధ రంగుల విగ్రహాల వల్ల చెరువులు కుంటలు కలుషితమై జలరాశులు అంతరించిపోతున్నాయి అందుకే ప్రకృతి పర్యావరణ మార్పు కోసం మట్టి ప్రతిమలను ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పరిశ్రమ కార్మికులు సిబ్బంది పాల్గొన్నారు.

కాచి చల్లార్చిన నీటిని తాగాలి

- పారిశుద్ధ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి
- మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి



నవతెలంగాణ-జహీరాబాద్

వర్షాలు కురుస్తున్నందున కాచి చల్లార్చిన నీటిని వడపోసి తాగాలని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి సూచించారు. శుక్రవారం పట్టణంలోని శాంతినగర్ భాగ రెడ్డి పల్లెలలో ఇంటింటికి తిరిగి ప్రజలకు అవగాహన కల్పించారు. పారిశుధ్యంతోపాటు ఇంట్లో ఉన్న పాత సామాగ్రిని ఎప్పటికప్పుడు పరిశుభ్రం చేసుకోవాలన్నారు. నీటి కూలర్లు కొబ్బరి బొండాలు లాంటివి ఇంటి పైన పెట్టుకోకూడదని తెలియపరిచారు. వర్షాలు కురుస్తున్నందున దోమల బెడద కూడా విపరీతంగా ఉంటుందన్నారు. దోమలను నివారించేందుకు ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలతో పాటు ప్రజలు కూడా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో శానిటరి ఇన్స్పెక్టర్లు సంధ్యా రాణి రవీందర్ రెడ్డి రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి



నవతెలంగాణ-కంది

అకాల వర్షాల వల్ల కూలిపోయిన ఇండ్లు, నష్టపోయిన పంటలను శుక్రవారం సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో పరిశీలించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఎం. నర్సిములు మాట్లాడుతూ గత వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల వలన మండలంలోని చర్ల గూడెం తదితర గ్రామల్లో ఇండ్లు, పంటలు నష్టపోయాయని, సంబంధిత అధికారులు వెంటనే పర్యటించి నష్ట నివారణ చర్యలు తీసుకోవాలన్నారు. నష్టానికి తగిన పరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నష్ట నివారణ చర్యలు తీసుకోవాల్సిన అధికారులు స్పందించకపోవడం శోచనీయమన్నారు. వెంటనే మండలాధికారులు పర్యటనలు నిర్వహించి నష్టపరిహారం వచ్చే విధంగా చొరవ చూపాలని, లేనియెడల ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కేవిపి ఎస్ జిల్లా అధ్యక్షులు ఎ.మాణిక్యం, నాయకులు మల్లయ్య, సరేందర్, చిన్న మల్లయ్య, సత్యమ్మ మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

బైరు మల్లయ్య స్ఫూర్తితో హక్కులకై పోరాడుతాం

- కల్లు గీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.రమేష్ గౌడ్



నవతెలంగాణ-సంగారెడ్డి

బైరు మల్లయ్య స్ఫూర్తితో కల్లుగీత కార్మికుల హక్కులకై పోరాడుతామని కల్లు గీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.రమేష్ గౌడ్ అన్నారు. శుక్రవారం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు, కల్లుగీత కార్మిక సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షులు బైరు మల్లయ్య 4 వ వర్ధంతి సందర్భంగా కల్లుగీత కార్మిక సంఘం సంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సంగారెడ్డిలోని సుందరయ్య భవనంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. రమేష్ గౌడ్ మాట్లాడుతూ బైరు మల్లయ్య కల్లుగీత కార్మికుల హక్కుల కోసం పోరాడిన గొప్ప నాయకుడని కొనియాడారు. దున్నే వానికి భూమి గీచే వానికే చెట్టు నినాదంతో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో పాల్గొన్నారన్నారు. వేలం పాటల విధానం రద్దు, సొసైటీల ఏర్పాటు ఎక్స్‌గ్రేషియా, పెన్షన్ తదితర హక్కులు వారి హయాంలోనే సాధించబడ్డాన్నారు. కల్లుగీత ఉద్యమాలతో పాటు ఇతర సామాజిక ఉద్యమాలలో పాల్గొని ప్రజల కోసం జీవితాంతం పోరాడిన గొప్ప నాయకుడన్నారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం సంగారెడ్డి మండల ఉపాధ్యక్షులు కృష్ణ గౌడ్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.నర్సింలు, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి దత్తు, నాయకులు వెంకటేశం గౌడ్, కృష్ణ, సుజాత తదితరులు పాల్గొన్నారు.

పరిశ్రమ చేపడుతున్న అక్రమ నిర్మాణాలు నిలిపివేయాలి

- టీఎస్ ఐఐసి చైర్మన్‌కు గ్రామస్థుల వినతి

నవతెలంగాణ-హత్నూర

మండల పరిధిలోని బోర్పట్ల గ్రామ పరిధిలో అనుమతులు లేకుండా చేపడుతున్న పరిశ్రమ నిర్మాణాలను నిలిపివేయాలని గ్రామ బోరపట్ల గ్రామ శివారులో ఎపిటోరియం ఫార్మా ప్రైవేట్ లిమిటెడ్ యూనిటీ 1 పరిశ్రమ యజమాన్యం ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణాలు చేపడుతుందని టీఎస్ ఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డికి ఫిర్యాదు చేశారు. అనుమతులు లేకుండా చేపడుతున్న అక్రమ నిర్మాణాలను వెంటనే నిలుపుదల చేయాలని నిర్మలా జగ్గారెడ్డికి అందజేసిన వినతిపత్రంలో వారు కోరారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ పరిశ్రమ అక్రమ నిర్మాణాల వల్ల గ్రామంలో ఉన్న రైతులు, విద్యార్థులు కాలుష్య కోరల్లో చిక్కుకొని నానా అవస్థలు పడుతున్నారని తెలిపారు. ప్రజల ఇబ్బందులు పట్టించుకున్న నాధుడే లేడన్నారు. పరిశ్రమ యాజమాన్యం మాత్రం ఎలాంటి అనుమతులు లేకుండా పరిశ్రమను విస్తరింప చేయడం ఎంతవరకు సమంజసమన్నారు. గ్రామంలో పరిశ్రమ నుంచి వెదజల్లే వాయు, నీటి కాలుష్యంతో ఇబ్బందులు పడుతూ అనేక రోగాల బారిన పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. భారీ వర్షాలు కురుస్తున్న వేళ కాలుష్య జలాలు నీటిలో వదులడం వల్ల పంటలు నాశనం అవుతున్నాయన్నారు. ఇప్పటికైనా చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి స్పందించి ఎపిటోరియం ఫార్మా ప్రైవేట్ లిమిటెడ్ యూనిటీ 1లో కొత్తగా అక్రమంగా కట్టిన భవనాలను తొలగించాలని వారు వినతిపత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో తలారి మల్లేశం, గౌండ్ల నాగరాజు, మల్లేశం గౌడ్,గొల్పలి ఆంజనేయులు, సాయిరాం, చంద్రశేఖర్, వినోద్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

వినాయక చవితి ఉత్సవాల నిర్వహణపై అవగాహన సదస్సు



నవతెలంగాణ-ఐడిఏ బొల్లారం

బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో వినాయక చవితి సందర్భంగా వివిధ వార్డులు, కాలనీలలో వినాయక చవితి ఉత్సవ నిర్వాహణపై కమిటి సభ్యులకు కమిషనర్ అవగాహన కల్పించారు. మున్సిపల్ కమిషనర్ మంగతాయారు సూర్యదేవర ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ మాట్లాడుతూ వినాయక చవితి ఉత్సవాల నిర్వహణకు మున్సిపాలిటీ ద్వారా పారిశుద్ధ్య నిర్వహణ, రోడ్లపై ఏర్పడ్డ గుంతలను పూడ్చడం, మాధవానికుంట నిమజ్జనం ఘాట్ దగ్గర విద్యుత్ దీపాలతో అలంకరణ, నిమజ్జనానికి క్రేన్ సదుపాయం, కావాల్సిన ఇతర ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ గంగాధర్ మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసే ఉత్సవ కమిటీల సభ్యులందరూ ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకుని పోలీసు శాఖ నుంచి తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలన్నారు. ఎలక్ట్రికల్ ఏఈ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఈ సంవత్సరం వినాయక చవితి ఉత్సవాలకు కానుకగా ఉచిత విద్యుత్ సరఫరా చేయుటకు ఆదేశించడం జరిగిందన్నారు. రెవిన్యూ ఆఫీసర్ టి నరసింహులు మాట్లాడుతూ పోలీస్ శాఖ, మున్సిపల్ కార్యాలయం, విద్యుత్ శాఖ మరియు వైద్య శాఖ సమన్వయంతో ప్రశాంత వాతావరణంలో వేడుకలు నిర్వహించడానికి తగు ఏర్పాట్లు చేశామన్నారు. ఉత్సవ నిర్వహణ సమయంలో అత్యవసర వైద్య సేవలు అందించుటకు వైద్య సిబ్బందిని కూడా ఏర్పాటు చేసినట్లు మెడికల్ ఆఫీసర్ నిర్మలా రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ సాయి కిరణ్ రెడ్డి, కాజిపల్లి,మాదారం పంచాయతీ కార్యదర్శులు, జూనియర్ అసిస్టెంట్ కర్ణాకర్ గౌడ్, బోర్డర్ ఆఫీసర్లు దుర్గాప్రసాద్, నయీమ్, సానిటరీ ఇన్స్పెక్టర్ వినోద్, మున్సిపల్ సిబ్బంది వివిధ ఉత్సవ కమిటీల సభ్యులు పాల్గొన్నారు.

వర్షాలతో దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం చెల్లించాలి



నవతెలంగాణ-వట్‌పల్లి

ఎడతెరిపి లేకుండా వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని పంటలతో నష్టపోతున్న రైతులకు ప్రభుత్వము నష్ట.పరిహారం చెల్లించాలని సీపీఐ(ఎం) ఆందోల్ డివిజన్ కన్వీనర్ డి విద్యాసాగర్ ప్రభుత్వాన్ని కోరారు, శుక్రవారం వట్పల్లి తహశీల్దార్ శ్రీనివాస్‌కు రైతులతో కలిసి వినతిపత్రం అందజేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయా గ్రామాలలో పంట నష్టపోయిన రైతుల వివరాలను సేకరించి అదేవిధంగా ఇల్లు కూలిన బాధితులకు తక్షణమే నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు, ఇప్పటికే పెసర పంట కూలీల కొరతతో పంట ఇంటికి తెచ్చుకోలేకపోవడంతో పంట చేలలోనే పెసరి మొలకెత్తి చేతికి రాకుండా పోయిందన్నారు. పూత ఖాతా దశలో ఉన్న పత్తి పంట వర్షపాతం ఎక్కువ కావడంతో గూడు రాలిపోతూ ఉట్టి కట్టెల్లా మిగిలిపోతున్నాయని పంటలను చూసి రైతులు కన్నీళ్లు పెడుతున్నారని పెట్టుబడి సైతం రాకుండా దిగుబడి పడిపోతుందని ఆందోళనలో ఉన్న రైతులకు ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. నష్టపరిహారాన్ని నిర్ధారణ చేసేందుకు ప్రత్యేక కమిటీని వేసి పంట నష్ట వివరాలన్నిటిని సేకరించి పంట నష్టపోయి ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులకు తక్షనమే నష్టపరిహారం చెల్లించాలన్నారు, ఆయన వెంట రైతులు శ్రీనివాస్ మహేష్,తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ ఐటిఐలో జాతీయ మెగా అప్రెంటిస్ షిప్ మేళ

- ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపల్ శ్రీనివాసరావు

నవతెలంగాణ-పటాన్ చెరు

ప్రభుత్వ ఐటిఐలో ఈ నెల 9న జాతీయ మెగా అప్రెంటీస్ షిప్ మేళ నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపల్ శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఈ జాతీయ మెగా మేళాలో ప్రముఖ కంపెనీలకు చెందిన ప్రతినిధులు పాల్గొంటున్నారని, పదవ తరగతి ఇంటర్ ఐటిఐ పూర్తిచేసిన ఆసక్తి గల అభ్యర్థులు వెబ్ సైట్ లో పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. అభ్యర్థులు బయోడేటా ఫామ్, అప్రెంటిస్ షిప్ రిజిస్ట్రేషన్ ప్రతి, పదవ తరగతి మేమో, ఐటిఐ మేమో, ఎస్ టి సి సర్టిఫికెట్, ఆధార్, పాన్, క్యాస్ట్ సర్టిఫికెట్ రెండు ఫోటోలతో హాజరవ్వాలని ఇతర సమాచారం కోసం అప్రెంటిస్ షిప్ అడ్వైజర్ మధుసూదన్ రావు (9440068152)ను సంప్రదించాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

అవగాహన లేకుండా మాట్లాడడం కాంగ్రెస్ నాయకులకు తగదు

- ఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-నర్సాపూర్



అవగాహన లేకుండా మాట్లాడడం కాంగ్రెస్ నాయకులకు తగదని బీఆర్ఎస్ నాయకులు, నర్సాపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ నహీముద్దీన్, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ శివకుమార్, మాజీ జెడ్పిటిసి భబ్య నాయక్, మండల పార్టీ అధ్యక్షులు భోగచంద్రశేఖర్‌లు అన్నారు. శుక్రవారం నర్సాపూర్‌లో వారు విలేకరులతో మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వంలో అభివృద్ధి జరగలేదని మాట్లాడడంలో ఎటువంటి అర్థం లేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి కాంగ్రెస్ నాయకుల కళ్లకు కనబడటం లేదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలుపరచడంలో ఘోరంగా విఫలమయ్యారన్నారు. కాంగ్రెస్ 9 నెలల పాలనలో ప్రజలు విసుగు చెందుతున్నారన్నారు. కాంగ్రెస్ నాయకులు వ్యక్తిగత విమర్శలు మానాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సత్యం గౌడ్, జితేందర్ రెడ్డి, ఊమ్లా నాయక్, సౌమ్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

మంజీరా నది పరివాహక ప్రాంతంలోకి ఎవరు వెళ్లవద్దు

- ఎస్సై సత్యనారాయణ

నవతెలంగాణ-హవేలీ ఘనాపూర్



సింగూర్ ప్రాజెక్టు నుంచి నీటిని విడుదల చేయడంతో మంజీరా నది పరివాహక గ్రామ శివారు ప్రాంతాలకు వరద రావడంతో మత్స్యకారులు, పశువుల కాపరులు వెళ్ళవద్దని హవేలీ ఘనాపూర్ ఎస్సై సత్యనారాయణ ప్రజలకు సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ సింగూరు నది పరివాహక ప్రాంతమైన కూచన్ పల్లి, ఫరీద్ పూర్, సర్దన గ్రామాల పరిసర ప్రాంతాల నుంచి వరద ప్రవాహం వేగంగా ఉండడంతో ఎవరు కూడా అటువైపు వెళ్ళవద్దని తెలిపారు. మండల ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో పండగలు జరుపుకోవాలని, ఇతరులకు ఇబ్బందులు లేకుండా గణేష్ ఉత్సవాల సభ్యులు పోలీసుల సూచనలు పాటించాలని తెలిపారు.

పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన సీఐ

నవతెలంగాణ-నార్సింగి



వినాయక చవితి, మిలాద్ ఉన్ నబీ పండుగలను భక్తి శ్రద్ధలతో, శాంతియుతంగా జరుపుకోవాలని శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్ సందర్శనకు వచ్చిన రామాయంపేట సీఐ వెంకట్ రాజు గౌడ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లో రికార్డులు తనిఖీ చేసి, నమోదైన కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సీఐ మాట్లాడుతూ రాబోయే పండగలను సామరస్యంగా, శాంతియుతంగా జరుపుకోవాలని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. మండపాల నిర్వాహకులకు, యువకులకు సూచనలు చేస్తూ మండపం నిర్వహణకు పోలీస్, విద్యుత్ శాఖల అనుమతులు తప్పనిసరన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ఐ అహ్మద్ మొహిఉద్దీన్, ఏఎస్ఐ మాణిక్ ప్రభ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు. శుక్రవారం సాయంత్రం 5 గం వరకు స్టేషన్ పరిధిలో మండపాల నిర్వహణ అనుమతుల కొరకు 43 దరఖాస్తులు వచ్చినట్లు ఎస్ఐ అహ్మద్ తెలిపారు.

అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాసం

నవతెలంగాణ-నార్సింగి



మండల పరిధి గ్రామమైన శంఖాపూర్ గ్రామంలోని ఒకటవ అంగన్వాడీ కేంద్రం లో పోషణ మాసం కార్యక్రమం నిర్వహించామని అంగన్వాడీ సూపర్వైజర్ సుజాత తెలిపారు. ఈ సందర్భంగా సుజాత మాట్లాడుతూ ప్రతి ఏటా దేశ వ్యాప్తంగా అంగన్వాడీ కేంద్రాలలో సెప్టెంబర్ నెలలో పోషణ మాసం నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా గర్భిణీలకు, బాలింతలకు, కిషోర బాల బాలికలకు పోషక విలువల ఆవశ్యకత పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు రాజ్యలక్ష్మి, గాయత్రి, ఏఎన్ఎం లు, ఆశా వర్కర్లు, ఆయాలు గర్భిణీలు, బాలింతలు, తల్లులు పాల్గొన్నారు.

నూతన ఎంపిడిఓగా ఆనంద్

నవతెలంగాణ-నార్సింగి



మండల పరిషద్ అభివృద్ధి అధికారి (ఎంపిడిఓ)గా శుక్రవారం ఆనంద్ స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ఇంచార్జీ ఎంపిడిఓ చిన్నా రెడ్డి సమక్షంలో పదవీ బాధ్యతలు చేపట్టారు. ఇదివరకు చేగుంట ఎంపిడిఓ చిన్నా రెడ్డి నార్సింగి మండలానికి ఇంచార్జీ ఎంపిడిఓగా వ్యవహరించారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఆనంద్ చిన్న శంకరం పెట్ మండల ఎంపిడిఓ కార్యాలయంలో సూపరింటెండెంట్‌గా బాధ్యతలు నిర్వర్తించగా, అధికారులు ఆయనకు నార్సింగి ఎంపిడిఓ బాధ్యతలను అప్పజెప్పారు. ఎంపిడిఓ కార్యాలయ సిబ్బంది నూతన ఎంపిడిఓకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆనంద్ మాట్లాడుతూ మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తానని, మండలానికి అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో నడిపించడానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ షేక్ సయీద్, ఏపీఓ రాజేశ్వర్ గౌడ్, జూనియర్ అసిస్టెంట్ భాను కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

క్రీడా ప్రాంగణం... నీళ్లకు నిలయం

- వెంకటాయిపల్లిలో క్రీడా ప్రాంగణం దుస్థితి



నవతెలంగాణ-తూప్రాన్

తూప్రాన్ మండలంలోని వెంకటాయిపల్లి గ్రామంలో గత ప్రభుత్వం హాయంలో నిర్మించిన క్రీడా ప్రాంగణం నీళ్లకు నిలయంగా మారింది. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గత ప్రభుత్వం ప్రతి గ్రామంలో క్రీడా ప్రాంగణాలు నిర్మించారు. వెంకటాయిపల్లి గ్రామంలో రూ.90 వేల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నిర్మించిన క్రీడా ప్రాంగణం గత నాలుగైదు రోజులుగా కురిసిన భారీ వర్షాల కారణంగా నీటితో నిండిపోయింది. నీటితో నిండిపోయిన క్రీడా ప్రాంగణంలో ఆటలెట్లా కొనసాగుతాయి. క్రీడా ప్రాంగణంలోకి చేరిన నీటిని తొలగించి, మట్టి పోసి, క్రీడాకారులు ఆడుకునే విధంగా ప్రభుత్వ అధికారులు స్పందించి ఈ క్రీడా ప్రాంగణాన్ని వినియోగంలోకి తీసుకురావాలని క్రీడాకారులు కోరుతున్నారు.

ఎన్సిసి సర్టిఫికెట్ల పంపిణీ



నవతెలంగాణ-పాపన్నపేట

మండల కేంద్రమైన పాపన్నపేట ఉన్నత పాఠశాలలో ఎన్సిసి ఏ సర్టిఫికెట్లను ఎన్సిసి సిటి ఓ ప్రవీణ్ కుమార్ శుక్రవారం పంపిణీ చేశారు. సుమారు 50 మంది విద్యార్థులకు వీటిని అందజేశారు. ఇటీవల నిర్వహించిన ఎన్సిసి ఏ సర్టిఫికెట్ పరీక్షలో ఉత్తీర్ణులు అయిన విద్యార్థులకు వీటిని అందజేశారు.

మట్టి వినాయకులను విద్యార్థుల అందజేత

నవతెలంగాణ-వెల్దుర్తి



ప్రకృతికి విరుద్ధంగా కాకుండా మట్టిలో కలవడానికి మట్టి వినాయకులను తయారుచేసి మండల కేంద్రంలోని ఎలకపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఉపాధ్యాయురాలు వీరేందర్ అశ్విని శుక్రవారం విద్యార్థులకు అందజేశారు. సామూహిక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. చిట్టి చిట్టి చేతులతో పూజా తంతు నిర్వహించారు. పిల్లల తల్లిదండ్రులు గ్రామస్తులు చూసి మురిసిపోయారు. ఇలా చేయడం వల్ల పిల్లలు ఐకమత్యం పాఠశాలపై మమకారం ఉపాధ్యాయులపై అనురాగం పెరుగుతుందన్నారు.

పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

- మెదక్ ఎంపీ రఘునందన్ రావు

నవతెలంగాణ-హవేలి ఘనాపూర్



పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించి నిత్య పూజలు నిర్వహించాలని మెదక్ ఎంపీ రఘునందన్ రావు అన్నారు. వినాయక చవితి పండుగను పురస్కరించుకోని మట్టి వినాయకులను శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో భక్తులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ రసాయన విగ్రహాలను చెరువులు, కుంటల్లో వేయడంతో అవి కరిగేందుకు నెలల తరబడి సమయం పట్టడమే కాక నీరంతా కలుషితమవుతుందన్నారు. పర్యావరణం కలుషితం కాకుండా ఉండేందుకు ప్రతి ఒక్కరూ మట్టి వినాయకులనే పూజించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ వేంకటేశ్వర్లు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మల్లన్న సాగర్ కాలువపై బ్రిడ్జి వెంటనే నిర్మించాలి

- వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు

నవతెలంగాణ-నిజాంపేట



మండల పరిధిలోని నార్లాపూర్ గ్రామ శివారులో మల్లన్న సాగరు కాల్వ పనులు నత్త నడకనా సాగడమే కాకుండా నార్లాపూర్ పులిమామిడి గ్రామాల మధ్య కట్టవలసిన బ్రిడ్జిని కట్టకుండా వదిలేశారు. ప్రభుత్వాలు మారడంతో బ్రిడ్జి కట్టడం కూడా మర్చిపోయారు. నిత్యం వందల కొద్ది వాహనాలు ఈ రోడ్డు వెంబడి రవాణా జరుగుతున్నది. బ్రిడ్జి కట్టకపోవడంతో లారీలు బురదలో కురుకుపోతున్నాయి. రాత్రిపూట ప్రయాణం చేయాలంటే ఎంతో ఇబ్బందులకు గురవుతున్నామని నార్లాపూర్ గ్రామస్తులు వాపోయారు. గజ్వేల్, చేగుంట, హైదరాబాద్, భువనగిరి, యాదగిరిగుట్ట, వెళ్లాలంటే నానా ఇబ్బందులకు గురవుతున్నామన్నారు. యాదగిరిగుట్ట వెళ్లవలసిన భక్తులకు చాలా ఇబ్బందులకు గురవుతున్నామని ప్రభుత్వం స్పందించి వెంటనే కట్టించాలి. ఇప్పటికైనా ప్రభుత్వం, సంబంధిత అధికారులు స్పందించి వెంటనే బ్రిడ్జిని కట్టించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

బ్రిడ్జిని వెంటనే నిర్మించాలి



నార్లాపూర్ పులి మామిడి గ్రామాల మధ్య ప్రయాణం చేయాలంటే అనేక ఇబ్బందులకు గురవుతున్నామని బ్రిడ్జి కట్టించినట్లయితే ఇబ్బందులు కలుగుతాయని, అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పట్టించుకోవడంలేదని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే బ్రిడ్జిని కట్టించాలి.

మిరుదొడ్డి కుమార్, నార్లాపూర్ వాసి

బ్రిడ్జి కట్టించి ప్రజల ఇబ్బందులను తొలగించాలి

దాదాపు 4 సంవత్సరాల నుండి బ్రిడ్జి కట్టకపోవడంతో తీవ్రఇబ్బందులకు గురవుతున్నాము. బ్రిడ్జి ఏర్పాటు చేసినట్లయితే ప్రయాణం సులభతరమవుతుంది.



వచ్చిపోయే లారీలు బురదలో కుంగిపోతున్నాయి. ఈ రోడ్డు వెంబడి గజ్వేల్ ,చేగుంట హైదరాబాద్, పట్టణాలకు అనేక వాహనాలు నడుస్తుంటాయి. యాదగిరిగుట్టకు భక్తులు వెళ్లాలంటే అనేక ఇబ్బందులకు గురవుతున్నాము. ప్రభుత్వము స్పందించి వెంటనే బ్రిడ్జిని కట్టించాలని కోరుతున్నాను.

సంగు ఎల్లం, నార్లాపూర్ వాసి

ప్రభుత్వ పథకాలను సద్వినియోగ పర్చుకోవాలి

- వికలాంగులకుఉపకరణాలు అందించాలి
- మెదక్ ప్రభుత్వ వైద్య కలశాల కోసం కృషి చేస్తా
- మెదక్ ఎంపీ రఘునందన్ రావు

నవతెలంగాణ - హవేలి ఘనాపూర్

ప్రజల కొరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అమలయ్యే ప్రతి పథకం సకాలంలో లబ్దిదారులకు అందేలా అధికారులు చూడాలని మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా అభివృద్ధిపై కో- ఆర్డినేషన్,మానిటరింగ్ సమావేశం దిశ సమావేశానికి ఎంపీ రఘునందన్ రావు అధ్యక్షత వహించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, మెదక్ మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, డి ఆర్ డి ఓ శ్రీనివాసరావు సంబంధిత విద్య, వైద్యం వ్యవసాయం ఇరిగేషన్ ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్ సివిల్ సప్లై, హౌసింగ్, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంబంధిత శాఖల సమగ్ర సమాచారాన్ని ఆయా శాఖల అధికారుల ద్వారా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రణాళిక ప్రకారం ప్రజా పయోగార్థం అమలుచేసే ప్రతి పథకం గురించి ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు, అవి అర్హులైన లబ్ధిదారులకు అందేలా అధికారులు చూడాలన్నారు. యం.జి.యన్.ఆర్.ఈ.జి.యస్ పథకం ద్వారా జిల్లాలో గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణలు చేయాలన్నారు. ఆసుపత్రులలో అధికారులు తనిఖీలు చేపట్టాలన్నారు. జిల్లాలోడెంగ్యూ సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని, అన్ని ఆరోగ్య కేంద్రాల్లోఅవసరమైన మందులు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. సదరం క్యాంప్ నిర్వహించాలని, సమాచారం పక్కగా ప్రజలకందించాలన్నారు. మున్సిపాలిటీలో శానిటేషన్ విషయంలో పకడ్బందీగా చర్యలు చేపట్టాలన్నారు. రైతుల సమస్యలు, ధరణి సమస్యలు క్షేత్రస్థాయిలో పరిష్కరించాలని సూచించారు. ఆగిపోయిన నాలుగు మెడికల్ కాలేజ్ లలో మెదక్ మెడికల్ కాలేజీ ఒకటి అన్నారు. మెదక్ మెడికల్



కాలేజి ఇన్ఫ్రా స్ట్రక్చర్, బిల్డింగ్ బాగుందనీ మెడికల్ కాలేజీ ఇవ్వాలని కేంద్రం దగ్గరికి వెళ్లి అప్పీల్ చేస్తామని ఎంపి తెలిపారు. దివ్యాంగులకు సదరన్ క్యాంపులు ఏర్పాటు చేసి సర్టిఫికెట్ మంజూరు చేసి పరికరాలు మంజూరు చేయాలని ఆదేశించారు. కొత్త రేషన్ దుకాణాలు విషయంలో కోర్టు కేసులు ఏమైనా ఉన్నాయా అని సివిల్ సప్లై అధికారులు అడిగి తెలుసుకున్నారు. నర్సాపూర్ 500 ఇండ్లను విషయంలో డ్రా తీసి లబ్ధిదారులకు కేటాయించాలని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ దిశా కమిటీ లో పార్లమెంట్ సభ్యులు చర్చించిన అంశాలను సంబంధిత శాఖల ద్వారా సమావేశాలు నిర్వహించుకుని తగు ఆదేశాలు జారీ చేస్తూ నిర్దేశిత గడువు తేదీలోగా నివేదికలు తయారు చేసుకుని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ మామిడ్ల జ్యోతి కృష్ణ, నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

28న ఛలో కలెక్టరేట్

- కార్మికుల హక్కులను కాలరాసే లేబర్ కోడ్‌ను ఎత్తివేయాలి
- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లిఖార్జున్

నవతెలంగాణ- తూప్రాన్



కాంట్రాక్ట్,నాన్ పర్మినెంట్ ఉద్యోగుల చట్టబద్ధత హక్కుల సాధనకు ఈనెల 28న చలో మెదక్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయాన్ని ముట్టడి విజయవంతం చేయాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జె.మల్లికార్జున్ కోరారు. శుక్రవారం తూప్రాన్ లోని శివసాయి ఫంక్షన్ హాల్ లో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏ.మహేందర్ రెడ్డి అధ్యక్షతన కాంట్రాక్ట్, నాన్ పర్మినెంట్ ఉద్యోగుల జిల్లా వర్క్ షాప్ నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు జె.మల్లిఖార్జున్ మాట్లాడుతూ కేంద్రంలో మూడోసారి అధికారం చేపట్టిన మోడీ సర్కార్ లేబర్ కోడ్‌లను అమల్లోకి తెచ్చేందుకు ప్రయత్నిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. కార్మికుల హక్కులను కాలరాసే లెబర్ కోడ్‌లను ఉపసంహరించుకోకపోతే తీవ్ర ప్రతిఘటన ఎదుర్కోక తప్పదని హెచ్చరించారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కనీస వేతనాలు పెంచకుండా కార్మికులకు అన్యాయం చేస్తుందని విమర్శించారు.షెడ్యూల్ ఎంప్లాయిమెంట్‌లలో కనీస వేతనం రూ 26 వేలు నిర్ణయించడంతో పాటు ప్రభుత్వ రంగ సంస్థలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను వెంటనే రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. చట్టబద్ధ హక్కుల కోసం నెలాఖరు వరకు సీఐటీయూ ఆధ్వర్యంలో పారిశ్రామిక, కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికుల సమస్యలపై నిర్వహించే కార్యక్రమాలలో కార్మికులందరూ సహకరించాలని, కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 28న మెదక్ జిల్లాలోని కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడి చేయు కార్యక్రమాన్ని మెదక్ జిల్లాలోని పనిచేస్తున్న పారిశ్రామిక కార్మికులు, ప్రభుత్వ సంస్థలలోని కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బస్వరాజు, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఏ.మల్లేశం, కడారి నాగరాజు, సుగుణ ప్రధాన కార్యదర్శి,జే యాదగిరి,కోశాధికారి కుమార్, రవీందర్,వినయ్ కుమార్,ఇండస్ మెడికేర్ ప్రధాన కార్యదర్శి బాలేష్, తిరుపతి, గురుమూర్తి,రమేష్, మిషన్ భగీరథ యూనియన్ నాయకులు స్వామి,కృష్ణ, కావేరి యూనియన్ నాయకులు బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించాలి

- మంత్రికి వినతి పత్రం ఇచ్చిన మాజీ జడ్పీటీసీ

నవతెలంగాణ-నార్సింగి



మండలంలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం దుబ్బాక శాసన సభ్యుడు కొత్త ప్రభాకర్ రెడ్డితో కలిసి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహకు వినతి పత్రాన్ని అందజేసినట్లు స్థానిక తాజా మాజీ జడ్పీటీసీ బాణాపురం కృష్ణా రెడ్డి తెలిపారు. శుక్రవారం కృష్ణా రెడ్డి మాట్లాడుతూ వినతి పత్రంలో పలు సమస్యల పరిష్కారం కోసం విన్నవించామని, మండల గ్రామల పంచాయితీ లలో చేసిన అభివృద్ధి కార్యక్రమాల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని కోరానని తెలిపారు. మండల కేంద్రం లోని ప్రభుత్వ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల కు భవనం లేక పిల్లల చదువు కోసం ఇబ్బందులు కలుగుతున్నాయని, వెంటనే పాఠశాల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భవనంలోనే ప్రభుత్వ జూనియర్ కళాశాల నడిపిస్తున్నారని, ఉన్నత పాఠశాల విద్యార్థులకు, కాలేజి విద్యార్థులకు దాని వల్ల ఇబ్బందులు కలుగుతున్నాయని, వెంటనే జూనియర్ కళాశాలకు వేరే భవనం మంజూరు చేయాలని కోరానని తెలిపారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గత నవంబర్ నుంచి స్టాఫ్ నర్స్ లేకపోవడం వల్ల డెలివరీ లు జరగడం లేవని, వెంటనే ఖాలీగా ఉన్న రెండు స్టాఫ్ నర్స్ పోస్టులలో నియామకాలు జరిపించాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో బిల్డింగ్ ను కూలగొట్టారని, దాని స్థానంలో నూతన భవనం నిర్మానికి మంజూరు ఇప్పించాలని కోరినట్లు మాజీ జడ్పీటీసీ కృష్ణా రెడ్డి తెలిపారు.

విద్యార్థులచే మట్టి గణపతి విగ్రహాల ఉచిత పంపిణీ

నవతెలంగాణ-మెదక్ టౌన్



క్షేత్రస్థాయి సేవా కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల మెదక్, వినాయక చవితి సందర్భంగాఎకో క్లబ్, వృక్షశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో పర్యావరణ మట్టి వినాయక విగ్రహాలను కళాశాలలో విద్యార్థులు స్వయంగా బంకమట్టి తెప్పించి కళాశాల ప్రాంగణంలో తయారు చేశారు. అమర్నాథ్ అన్నదాన సేవా సమితి, సిద్ధిపేట వారి సహకారంతో తెచ్చిన మట్టి వినాయక విగ్రహాలతో కలిపి ఉచితంగా హౌసింగ్ బోర్డు కాలనీలో ఇంటింటికి వెళ్లి పంపిణీ చేశారు. అందులో భాగంగానే పర్యావరణ పరిరక్షణ మట్టి వినాయకుల విగ్రహాల వాడకం, ప్రాముఖ్యతను గురించి విద్యార్థులు సవివరంగా వారికి చెప్పడం జరిగింది. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించినందుకు కళాశాల ప్రిన్సిపల్ కి, వృక్షశాస్త్ర విభాగాధిపతి కి, ఎకో క్లబ్ వారికి పాల్గొన్న విద్యారులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ హుస్సేన్ వృక్షశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ కె నాగేందర్, మురళి, డా.రాజు, టి జి.యస్. ఆర్ టి సిడిఎం విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రశాంత వాతావరణంలో పండుగలు చేసుకోవాలి

- జిల్లా ఎస్.పి.ఉదయ్ కుమార్ రెడ్డి

నవతెలంగాణ-హవెలిఘనపూర్



జిల్లా ప్రజలు ప్రశాంత వాతావరణంలో పండుగలు చేసుకోవాలని, గణేష్ మండపాల ఏర్పాట్లు పోలీస్ సూచనలు పాటించాలని మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి అన్నారు శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఇతర మతస్తులను గౌరవిస్తూ తమ పండుగలు శాంతి యుతంగా జరుపుకోవాలన్నారు. ఇలాంటి సమయాల్లో ప్రజలు తమ ఐక్యతను చాటుకోవాలని తెలిపారు. అనుమతి పొందిన మండపాలకు నిమజ్జనం వరకు పోలీస్ వారి సహకారం ఉంటుందని, ఇదివరకే అన్ని శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి పండగల సందర్భంగా చేయాల్సిన ఏర్పాట్లపై ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. పోలీస్ అధికారులు ఇతర శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడటం జరుగుతుందన్నారు. ఏమైనా చిన్న సంఘటనలు జరిగితే లోకల్ పోలీసుల దృష్టికి లేదా డయల్ -100, జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ 8712657888 సమాచారం అందించాలన్నారు. ఎవరైనా ఉద్దేశపూర్వకంగా సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టులు పెడితే అలాంటి వారిపై ప్రత్యేక నిఘా పెట్టి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మండపాల నిర్వాహకులు పోలీస్ వారికి సహకరించాలని ఎస్పీ కోరారు.

వియంఆర్ ఫౌండేషన్ స్పోర్ట్స్ డ్రెస్ పంపిణీ

నవతెలంగాణ-నిజాంపేట



మండల పరిధిలోని రాంపూర్ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వీఎం ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్పోర్ట్స్ డ్రెస్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఫౌండేషన్ చైర్మన్ వంగ మహేందర్ రెడ్డి హాజరయ్యారు. ఆయన చేతుల మీదుగా విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు సహాయం చేయడం తన అదృష్టంగా భావిస్తున్నానని. విద్యార్థులు బాగా కష్టపడి చదివి వృద్ధిలోకి రావాలని ఉపాధ్యాయుల మార్గదర్శకత్వంలో నడవాలని తెలిపారు. ఒత్తిడి లేని చదువు నేర్చుకోవాలని మంచి మార్కులు సాధించి పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పద్మారెడ్డి, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్, తాజా మాజీ కో ఆప్షన్ మెంబర్ ఎండి. గౌస్, ఉపాధ్యాయులు ఈశ్వరయ్య అర్జున్, సుకన్య, నరేష్, చంద్రకాంత్, కుమారస్వామి, ఫాతిమాభానులు తదితరులు పాల్గొన్నారు.

సభ్యత్వ నమోదును కార్యకర్తలు సీరియస్‌గా తీసుకోవాలి

- ఎంపీ రఘునందన్ రావు

నవతెలంగాణ-మెదక్ టౌన్



ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ ఈ సభ్యత నమోదును చాలా సీరియస్‌గా తీసుకోవాలని ఎంపీ రఘునందన్ రావు అన్నారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు సంయుక్త మోర్చాల సభ్యత్వ నమోదును మెదక్ జిల్లా బిజెపి కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎంపీ రఘునందన్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా రఘునందన్ రావు మాట్లాడుతూ తెలంగాణను భారతదేశంలో నంబర్ వన్ ఉండే విధంగా కార్యకర్తలు నాయకులు కృషి చేయాలన్నారు. ఈ సభ్యత నమోదు కార్యక్రమంతో పార్టీని సంస్థాగతంగా ఇంకా పటిష్టం చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రపంచంలోనే మరొకసారి నెంబర్ 1 గా ఉండే విధంగా సభ్యత్వాలు నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శులు ఎం ఎల్ ఎన్ రెడ్డి, సిహెచ్ శ్రీనివాస్, గోడ రాజేందర్, జిల్లా ఉపాధ్యక్షులు తీగల శ్రీనివాస్ గౌడ్, పంజా విజయ్, జిల్లా మోర్చా అధ్యక్షులు గడ్డం కాశీనాథ్, బెండవీన, రెడ్యానాయక్, మండల అధ్యక్షులు నాయన ప్రసాద్, రంజిత్ కుమార్, బి రాములు, ప్రభాకర్, సీనియర్ నాయకులు రాగి రాములు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మట్టి గణపతి ప్రతిమలను పూజించి పర్యావరణాన్ని రక్షించాలి



- జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి

నవతెలంగాణ-సిద్దిపేట కలెక్టరేట్

వినాయక చవితి సందర్భంగా మట్టితో చేసిన గణపతి ప్రతిమలను పూజించి పర్యావరణాన్ని రక్షించాలని కలెక్టర్ ఎం. మను చౌదరి జిల్లా ప్రజలందరికీ తెలిపారు. శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయల సముదాయంలోని రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ప్రాంతీయ కార్యాలయం రామచంద్రపురం వారి ఆధ్వర్యంలో జిల్లాలో ఉచిత మట్టి వినాయక విగ్రహాల వితరణ కార్యక్రమంలో భాగంగా మట్టి గణపతి ప్రతీమను కాలుష్య నియంత్రణ మండలి అసిస్టెంట్ డైరెక్టర్ గౌతమి జిల్లా కలెక్టర్‌కు అందజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. మట్టి గణపతులను ప్రతిష్టిస్తే తద్వారా పర్యావరణాన్ని కాపాడాలని పకృతి సిద్ధమైన సహజ రంగులను మాత్రమే ఉపయోగించాలి.పర్యావరణ ప్రేమికులు ప్రతి ఒక్కరు మట్టి విగ్రహాలను పూజించాలని ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజలందరు భాగస్వామ్యం కావాలన్నారు. జిల్లాలో సుమారుగా 2500 మట్టి గణపతి విగ్రహాలు ఉచితంగా పంపిణీ చేస్తున్న కాలుష్య నియంత్రణ మండలి అధికారులను అభినందించారు. పర్యావరణాన్ని కాపాడడంలో అందరి భాగస్వామ్యం అవసరమని తెలిపారు. అనంతరం సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ గరీమా అగర్వాల్, కలెక్టరేట్ సిబ్బంది మట్టి గణపతి విగ్రహలను పంపిణీ చేశారు.

పట్టణంలోని పలు ప్రాంతాల్లో పర్యటించిన మున్సిపల్ కమిషనర్

నవతెలంగాణ-సిద్దిపేట



పట్టణంలోని పలు వార్డుల్లో మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్ శుక్రవారం పర్యటించారు. కుషాల్‌నగర్‌లోని స్మశాన వాటికలో విద్యుత్ దీపాలు లేకపోవటం వలన చీకటితో ఇబ్బందిగా ఉందని కమిషనర్ దృష్టికి తీసుకురాగా, విద్యుత్ దీపాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. స్మశాన వాటిక గేట్ ముందు మట్టి రోడ్డు వలన ఇబ్బందిగా ఉందని సీసీ బెడ్ వేయాలని విజ్ఞప్తి చేశారు. చనిపోయిన వారి అస్థికలు బద్రపరుచుటకు ఒక గదిని సైతం నిర్మించాలని, మూత్రశాలల మిగులు పనులు వీలైనంత త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. స్నానాలు చేసిన నీరు బయటకు పోవటానికి యూజీడీ కనెక్షన్ సైతం ఇవ్వాలన్నారు. అనంతరం కోమటి చెరువు వద్ద నైట్ గార్డెన్ వద్ద యూజీడీ సమస్యను వెటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మెన్ కడవేర్గు రాజనర్సు, కౌన్సిలర్ గ్యాదరి రవీందర్, అక్తర్ పటేల్, అధికారులు ప్రేరణ, పాల్గొన్నారు.

దుద్దెడ శివారులో లీగల్ వెంచర్ తనిఖీ

- అదనపు కలెక్టర్

నవతెలంగాణ-కొండపాక



కొండపాక మండలం దుద్దెడ శివారులోని సప్తగిరి లీగల్ వెంచర్‌ను జిల్లా అదనపు కలెక్టర్ గరీమా అగర్వాల్ శుక్రవారం తనిఖీ చేశారు. వెంచర్‌లో నిబంధనల ప్రకారం చేపట్టిన అభివృద్ధి పనులను తనిఖీ చేశారు. గ్రామపంచాయతీకి ఇవ్వాల్సిన 10 శాతం భూమి వివరాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో సీపీఓ వందనం, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, తహసీల్దార్ దిలీప్ నాయక్, పీఆర్ఏ ఈ తిరుపతి రెడ్డి, పంచాయతీ కార్యదర్శి చక్రపాణి తదితరులు ఉన్నారు.

దామరకుంటలో ఓపెన్ స్కూల్



- ఓపెన్ స్కూల్ అడ్మిషన్స్ ప్రారంభం

నవతెలంగాణ-మర్కుక్

చదువును మధ్యలో మానేసిన గృహిణులు, యువకులకు ఓపెన్ స్కూల్ ద్వారా ఉన్నత చదువులు చదువుకునే అవకాశం ఉందని దామరకుంట ఓపెన్ స్కూల్ సమన్వయ కర్త వెంకట రాములు అన్నారు. అడ్మిషన్ ప్రక్రియలో భాగంగా శుక్రవారం గోడ పత్రిక, కర దీపిక, కరపత్రంలను ఉపాధ్యాయులులతో కలిసి విడుదల చేశారు. ఆడ్మిషన్స్, మరిన్ని వివరాలకు కోసం బ్రహ్మయ్య 9490022739 నెంబర్ ద్వారా సంప్రదించి అధ్యయన కేంద్రములో అడ్మిషన్ పొందాలన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తదితరులున్నారు.

పది ఏండ్ల అభివృద్ధి మెయిన్ రోడ్లు చూస్తే తెలుస్తాది

- కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బంక చందు

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్



గత ప్రభుత్వం అధికారంలో ఉన్న పదేళ్ల అభివృద్ధి హుస్నాబాద్ పట్టణ మెయిన్ రోడ్లను చూస్తే తెలుస్తుందని హుస్నాబాద్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బంక చందు ఒక ప్రకటనలో తెలిపారు. బీఆర్ఎస్ నాయకులు ప్రెస్ మీట్ పెట్టి ఒక మండల అధ్యక్షులుగా మీకేం తెలుసని అన్న నాయకులకు భారీ వర్షాలతో మీ అభివృధి కనబడలేదా అని ప్రశ్నించారు. రూ.10వేల కోట్లు పెట్టి హుస్నాబాద్ అభివృద్ధి చేశామనే నాయకులు ఎక్కడ చేశారో చూపించాలన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తయితే ఎందుకు నీళ్ళు నింప లేకపోయరని అన్నారు. తెలంగాణ ఉద్యమ నాయకుడు పార్లమెంటు సాక్షిగా పోరాడి తెలంగాణ తెచ్చిన నాయకుడు పొన్నం ప్రభాకర్ అన్నారు. పదేళు అబద్దాలతో ప్రజలను మోసం చేస్తే ప్రజలు మిమ్ములను ఓడించారన్నారు. కాంగ్రెస్ నాయకులను విమర్శించే నైతిక హక్కు బీఆర్ఎస్ నాయకులకు లేదని హెచ్చరించారు.

జిట్టా బాలకృష్ణారెడ్డి అకాలమరణం బాధాకరం

నవతెలంగాణ-సిద్దిపేట



తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు, యువజన సంఘాల సమితి వ్యవస్థాపకులు, భారత ప్రభుత్వం ద్వారా జాతీయ యువజన అవార్డు గ్రహీత జిట్టా బాలకృష్ణారెడ్డి గత కొన్ని రోజులుగా బ్రెయిన్ ఇన్ఫెక్షన్‌తో సికింద్రాబాద్ యశోదా ఆసుపత్రిలోని చికిత్స పొందుతు తుదిశ్వాస విడువడం బాధాకరమని యువజన సంఘాల నాయకులు, సిద్దిపేట మున్సిపల్ కౌన్సిలర్ కలకుంట్ల మల్లికార్జున్, జాతీయ యువజన అవార్డు గ్రహీత దేశబోయిని నర్సింహులు అన్నారు. యువజన సంఘాల ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా యువజన సంక్షేమ కార్యక్రమం ఆవరణం స్టేడియం వద్ద ఆయన చిత్ర పటానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘాల జిల్లా నాయకులు స్వామి, అధికం రాజు, శ్రీనివాస్, రవి పాల్గొన్నారు.

ప్రశాంతంగా పండుగలు నిర్వహించుకోవాలి

నవతెలంగాణ -నంగునూరు




ప్రశాంతమైన వాతావరణంలో పండుగలు నిర్వహించుకునేలా చర్యలు తీసుకోవాలని తహశీల్దార్ జి.సరిత గ్రామ ప్రత్యేక అధికారులకు సూచించారు. నంగునూరు మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులతో కోఆర్డినేషన్ సమావేశం నిర్వహించారు. ఎంపీడీఓ లక్ష్మప్ప, రాజగోపాల్ పేట ఎస్ఐ ఎం.డి.అసీఫ్ లతో కలిసి వారు మాట్లాడుతూ వినాయక మండపాలు ట్రాఫిక్‌కు ప్రజలకు ఇబ్బంది లేకుండా ఉండాలని తెలిపారు. నిమజ్జన ప్రదేశాలను సంబంధిత గ్రామ స్థాయి అధికారులు అందరూ కలసి సందర్శించి ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. నిమజ్జనం ప్రదేశాలలో కరెంటు లైటింగ్ విషయంలో తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని తెలిపారు. వినాయక నిమజ్జనం జరిగే ప్రదేశాలను అధికారులందరూ కలసి సందర్శించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రత్యేక అధికారులు శశాంక్ గణేశ్, నర్సింగరావు, మారుతి, ప్రభాకర్ రావు, ఎంపీఓ సత్యనారాయణ, రెవిన్యూ ఇన్స్పెక్టర్ లింగం, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు హాజరైనారు.

బైరు మల్లయ్య స్ఫూర్తితో కల్లుగీత కార్మికుల హక్కులకై పోరాడుతాం

- కేజీకేఎస్ జిల్లా కార్యదర్శి బండకింది అరుణ్


నవతెలంగాణ-చేర్యాల



తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు, కల్లుగీత కార్మిక సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షులు బైరు మల్లయ్య స్పూర్తితో కల్లుగీత కార్మికుల హక్కుల కోసం పోరాడుతామని తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం సిద్దిపేట జిల్లా కార్యదర్శి బండకింది అరుణ్ అన్నారు. బైరు మల్లయ్య 4 వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం చేర్యాల పట్టణ కేంద్రంలోని వృత్తి సంఘాల కార్యాలయంలో మల్లయ్య చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం సంఘం చేర్యాల పట్టణ గౌరవాధ్యక్షుడు అంబటి గోపాల్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో అరుణ్ మాట్లాడుతూ బైరు మల్లయ్య కల్లుగీత కార్మికుల హక్కుల కోసం పోరాడిన గొప్ప నాయకుడని కొనియాడారు. దున్నే వానికి భూమి గీచేవానికే చెట్టు నినాదంతో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో పాల్గొన్నారని గుర్తు చేశారు. వేలం పాటల విధానం రద్దు, సొసైటీల ఏర్పాటు ఎక్సిగ్రేషియా, పెన్షన్ తదితర హక్కులు ఆయన హయాంలోనే సాధించబడ్డాయన్నారు. నేటికీ గీత కార్మికులు వృత్తిని నమ్ముకుని లక్షలాది మంది జీవిస్తున్నారని, వారి ఉపాధి మెరుగుపరిచే విధంగా వారి సమస్యల పరిష్కారం కోసం కల్లుగీత కార్మిక సంఘం మల్లయ్య స్పూర్తితో పని చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కేజీకేఎస్ చేర్యాల పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు గుడాల గణేష్, పచ్చిమడ్ల రాములు, పట్టణ కమిటీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

పత్తి పంటను సందర్శించిన వ్యవసాయ అధికారులు

నవతెలంగాణ- జగదేవపూర్



జగదేవపూర్ మండలంలోని ఇటిక్యాల, అలిరాజుపేట గ్రామల లోని పత్తి పంటలను ములుగు సహాయ వ్యవసాయ సంచాలకులు అనిల్ కుమార్, మండల వ్యవసాయ అధికారి వసంతం రావులు శుక్రవారం సందర్శిచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత అధిక వర్షాలకు పత్తి పంటలో పారా విల్ట్ లేదా సడెన్ విల్ట్ అధికంగా ఉండటం గమనించటం జరిగిందని ఇది పొలంలో చెదురుమదురుగా కొన్ని ప్రాంతాల్లో కనిపిస్తుందని దీని లక్షణాలు ఇతర తెగుళ్ల లక్షణాలకు పోలిక ఉండటం వల్ల అయోమయానికి గురిచేస్తుంది అన్నారు. ఎండిపోవడం, రంగు మారిపోవడం దీని ముఖ్య లక్షణాలు అన్నారు. వేగంగా పెరిగే మొక్కలు, అధికంగా పై ఆకులు, అధిక మొత్తంలో పత్తి కాయలు ఉన్న మొక్కల్లో ఈ రుగ్మత అధిక ప్రభావం చూపిస్తుంది. కాయలు, ఆకులు రాలిపోవడం కాయలు విచ్చుకోకపోవడం కూడా జరగవచ్చు. అలాగే పంట మార్పిడి జరిగిన పొలాల్లో దీని ప్రభావం లేదని అన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం నష్టపోయిన రైతులను గుర్తించి ప్రభుత్వానికి నివేదిక పంపుతామన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణ అధికారులు ఖలీల్, భాను ప్రకాష్, కిరణ్, శరణ్య, సమత, రైతులు పాల్గొన్నారు.

అమరవీరుల సంస్మరణ సభలను జయప్రదం చేయాలి

- సీపీఐ(ఎం) సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి
- సీపీఐ(ఎం) సిద్దిపేట జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాళ్ళ బండి శశిధర్
- జిల్లా కార్యాలయంలో సంస్కరణ సభల కరపత్రాలు విడుదల







నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్, మద్దూరు, దుబ్బాక

భూమి కోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం నాడు సాగిన మహత్తర వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరులను స్మరిస్తూ సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో జరిగే సంస్కరణ సభలను జయప్రదం చేయాలని సిద్దిపేట పార్టీ కార్యాలయంలో సీపీఐ(ఎం) సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి, దూల్మిట్ట మండల కేంద్రంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాళ్ళ బండి శశిధర్ ప్రజలకు పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా వ్యాప్తంగా సెప్టెంబర్ 10 నుంచి 17 వరకు నిర్వహించే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరుల సంస్మరణ సభల కరపత్రాలను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా మల్లారెడ్డి, శశిధర్ మాట్లాడుతూ ఆనాడు నిజాం రజాకార్లు, భూస్వాములు, దొరలు, జాగిర్దారులకు వ్యతిరేకంగా వ్యతిరేకంగా దున్నేవానికే, వెట్టిచాకిరి మట్టు పెట్టాలని, పీడన అణచివేతకు వ్యతిరేకంగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం సాగిందని ఈ పోరాటంలో అనేకమంది ప్రజలు విముక్తి కోసం పోరాడి అమరులైనారని ఈ పోరాటానికి కమ్యూనిస్టు పార్టీ నాయకత్వం వహించి 10 లక్షల ఎకరాల భూములు పంచి వెట్టి చాకిరి నుంచి విముక్తి కల్పించిందన్నారు. సిద్దిపేట జిల్లాలో వీరభైరాన్ పల్లిలో 1948 ఆగస్టు 27న నిజాం రజాకార్లు గ్రామం పై దాడి చేసి 96 మందిని పొట్టన పెట్టుకున్నారని దీనికి వ్యతిరేకంగా ప్రజలు ఉవ్వెత్తున పోరాటం సాగించి ప్రజలను కాపాడారని రజాకార సైన్యాల దాడి నుంచి రక్షించారని తెలిపారు. బైరాన్ పల్లి పోరాట స్ఫూర్తితో తెలంగాణ వ్యాప్తంగా పోరాటాలు ఉధృతంగా సాగాయని ఆ పోరాట దాటికి తట్టుకోలేక నైజాం నవాబులు భారత సైన్యాలకు లొంగిపోయి హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేశారని 400 ఏళ్ల పరిపాలించిన నైజాం పాలనకు చరమగీతం పాడారని ఇది ఎర్రజెండా పోరాట విజయమని తెలిపారు. కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో ఆనాడు కుల మతాలకతీతంగా ప్రజలందరినీ ఐక్యం చేసి గొప్ప పోరాటం కానీ ఈ పోరాటంతో ఏమాత్రం సంబంధం లేని స్వతంత్ర పోరాటంలో కూడా ఏమాత్రం పాత్రలేని మతోన్మాద శక్తులు ఈ పోరాటాన్ని మతాల మధ్య జరిగిన పోరాటంగా చిత్రీకరిస్తూ వాస్తవాలను వక్రీకరిస్తూ రాజకీయక పబ్బం గడుపుకోవాలని చూస్తున్నారని ప్రజలు వాస్తవాలను గ్రహించి కుల మతాల పేరుతో విడదీసి ఐక్యతకు విఘాతం కలిగిస్తున్న వారి విధానాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు సాగించాలన్నారు. ఈ పోరాటంలో కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు 4500 మంది ప్రాణాలర్పించారని ఆ పోరాట అమరవీరులను స్మరిస్తూ సిద్దిపేట జిల్లాలో సెప్టెంబర్ 10వ తేదీన చిట్యాల చాకలి ఐలమ్మ వర్ధంతి రోజున గజ్వేల్ పట్టణంలో బైక్ ర్యాలీ సంస్మరణ సభ ఉంటుందని, 12వ తేదీన దుబ్బాక పట్టణంలో, 14వ తేదీన వీరభైరాన్ పల్లి లో ప్రజానాట్యమండలి రాష్ట్ర కళాకారులచే 'శౌర్య యాత్ర ' వీర తెలంగాణ వీధి నాటిక ప్రదర్శన అనంతరం సంస్మరణ సభ ఉంటుందని, 16వ తేదీన హుస్నాబాద్‌లో, 17వ తేదీన సిద్దిపేటలో సంస్మరణ సభలు జరుగుతాయని ఈ సభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కాముని గోపాలస్వామి, రాళ్ళ బండి శశిధర్, జిల్లా కమిటీ సభ్యులు చొప్పరి రవికుమార్, జాలిగపు శిరీష, దాసరి ప్రశాంత్, నాయకులు రెడ్డమైన అరవింద్, బత్తుల అభి తదితరులు పాల్గొన్నారు.

పీఏసీఎస్ అభివృద్ధికి దోహదపడాలి

- పెట్రోల్ బంకు పున్ణప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే కవ్వంపల్లి





నవతెలంగాణ-బెజ్జంకి

రైతుల సంక్షేమమే ధ్యేయంగా సేవలందిస్తున్న పీఏసీఎస్ అభివృద్ధికి అందరూ దోహదపడాలని మానకొండూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని బేగంపేట గ్రామ శివారులోని పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పెట్రోల్ బంకును ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ నాస్కాబ్ జాతీయ చైర్మెన్ కొండూరి రవీందర్ రావు, పీఏసీఎస్ చైర్మెన్ తన్నీరు శరత్ రావుతో కలిసి పున్ణ ప్రారంభించారు. పీఏసీఎస్ అందించే నాణ్యమైన ఇందనాన్ని రైతులు, వాహనదారులు వినియోగించు కోవాలని ఎమ్మెల్యే సూచించారు. ఏఎంసీ చైర్మెన్ పులి క్రిష్ణ, వైస్ చైర్మెన్ చిలువేరు శ్రీనివాస్ రెడ్డి, మండలాధ్యక్షుడు ముక్కీస రత్నాకర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్, పీఏసీఎస్ డీఎస్ఓ నాగేశ్వర్ రావు, డైరెక్టర్లు, సీఈఓ శ్రీనివాసు, సిబ్బంది కాంగ్రెస్ శ్రేణులు, అయా గ్రామాల రైతులు హజరయ్యారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో అయా గ్రామాల 27 మంది లబ్ధిదారులకు సుమారు రూ.7.48 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అందజేశారు.

రూ.5 లక్షల ఎక్స్ గ్రేసీయా అందజేత

మండల పరిధిలోని తోటపల్లి గ్రామానికి చెందిన సందిరి లక్ష్మన్ ఇటీవల వరద ఉధృతిలో మృతి చెందిన విషయం విదితమే. మానకొండూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మృతుని కుటుంబ సభ్యులను కాంగ్రెస్ నాయకులతో పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం ప్రభుత్వం అందజేసిన రూ.5 లక్షల ఎక్స్ గ్రేసీయా చెక్కును బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.

వాసవి సేవా కార్యక్రమాలు అభినందనీయం

- వాసవి క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ భానూరి నర్సింలు

నవతెలంగాణ-సిద్దిపేట



వాసవి క్లబ్, యూత్ క్లబ్ చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని వాసవి క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ భానూరి నర్సింలు అన్నారు. గవర్నర్ అధికారిక పర్యటన సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా, వర్గ బేధాలు లేకుండా అందరికీ సేవ చేయడమే వాసవి క్లబ్ లక్ష్యం అన్నారు. గవర్నర్ చేతుల మీదుగా గంప వెంకట్రాజం జ్ఞాపకార్థం వారి కుమారుల ఆర్థిక సహాయంతో స్థానిక హై స్కూల్ గ్రౌండ్ లో సిమెంటు బెంచి, అన్నపూర్ణేశ్వరి గుడి సమీపంలో తోట బాల లింగం జ్ఞాపకార్థం వారి కుమారుడు విశ్వం సహాయంతో సిమెంట్ బెంచి, ఇల్లెందు నాగేందర్ సహకారంతో ఒక సిమెంట్ బెంచ్ లను ఆయన ప్రారంభించారు. వైశ్య భవన్ లో నిరుపేద మేడిశెట్టి స్వాతికి కుట్టు మిషన్ పంపిణీ చెసి, చింత రాజేంద్రప్రసాద్ సహకారంతో పదిమంది నిరుపేదలకు 10 కిలోల చొప్పున బియ్యం, పుల్లూరి శశాంక్, కాసన గొట్టు శ్రవణ్ కుమార్ సహకారంతో పదిమంది నిరుపేదలకు 300 చొప్పున పింఛన్ పంపిణీ చేశారు. ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులను, జర్నలిస్టు డే సందర్భంగా పాత్రికేయులకు ఘనంగా సన్మానించారు. యాంసాని హనుమంతు మరణించగా కుటుంబానికి రూ.12500 సభ్యుల సహాయంతో అందజేశారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ నాయకులు గంప శ్రీనివాస్, కోర్తివాడ రాజేందర్, పుల్లూరి శివకుమార్, డిస్టిక్ ఇన్చార్జులు, క్లబ్ అధ్యక్షులు, జోన్ చైర్మెన్లు, నాయకులు, పాల్గొన్నారు.

సైబర్ నేరాలు పట్ల అప్రమత్తంగా ఉండాలి

- తొగుట సీఐ ఎస్కె లతీఫ్, ఎస్ఐ రవి కాంత్ రావు

నవతెలంగాణ-తొగుట



మూఢనమ్మకాలు నమ్మవద్దని, సైబర్ నేరాలు పట్ల అప్రమత్తంగా ఉండాలని తొగుట సీఐ ఎస్కె లతీఫ్, ఎస్ఐ రవి కాంత్ రావు అన్నారు. గురువారం రాత్రి పోలీస్ స్టేషన్ పరిధిలోని చందాపూర్ గ్రామంలో పోలీసు కళాబృందం ప్రజలను చైతన్య పరిచే కను విప్పు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలీసు కమిషనర్ ఆదేశాను సారం శాంతియుతంగా పండుగలు నిర్వహించుకోవాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ రోడ్డు, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పిల్లల ప్రవర్తనలో ఏమై నా మార్పులు ఉన్నాయా అని, ఇంటికి ఏమైనా ఆన్లైన్ ద్వారా పార్సల్స్ వస్తున్నాయా ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని తల్లిదండ్రులకు సూచించారు. పిల్లల ప్రవర్తనలో ఎలాంటి అనుమానం వచ్చిన వెంటనే పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించాలని అన్నారు. మానవ తప్పిదం వల్లే సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఏదైనా సైబర్ నేరం జరిగితే వెంటనే 1930 కాల్ చేసి ఫిర్యాదు చేయాలని తెలిపారు. కళాబృందం సభ్యులు సామాజిక రుక్మతుల గురించి ప్రజలను చైతన్య పరుస్తున్నందుకు అభినందించి, గ్రామ పెద్దలు కళాబృందం సభ్యులను శాలువతో సన్మానించారు. మూఢనమ్మకా లు, రోడ్డు ప్రమాదాలు, గంజాయి ఇతర మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలు, సామాజిక రుక్మ తల గురించి సిద్దిపేట పోలీస్ కళాబృందం సభ్యులు, సాంస్కృతిక సారధి బృందం సభ్యులు నాటకాల, పాటల రూపంలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రజలు, ప్రజాప్రతినిధులు, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

దుబ్బాకలో బీఆర్ఎస్ వర్సెస్ కాంగ్రెస్

- విగ్రహాల ఏర్పాటు కోసం ఇరు వర్గాల వివాదం
- భారీగా మోహరించిన పోలీసులు..
- పలువురు బీఆర్ఎస్ నాయకులపై కేసులు నమోదు



నవతెలంగాణ-దుబ్బాక

సిద్దిపేట జిల్లా దుబ్బాకలో శుక్రవారం విగ్రహాల ఏర్పాటుపై బీఆర్ఎస్ వర్సెస్ కాంగ్రెస్ శ్రేణుల మధ్య వాగ్వాదంతో ఘర్షణ వాతావరణం తలెత్తింది. దుబ్బాక పట్టణ కేంద్రంలోని బస్టాండ్ ఎదురుగా దివంగత మాజీ మంత్రి చెరుకు మత్యంరెడ్డి విగ్రహ ఏర్పాటు కోసం కాంగ్రెస్ శ్రేణులు, దివంగత మాజీ ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి విగ్రహాన్ని అదే ప్రదేశంలో ఏర్పాటు చేస్తామంటూ బీఆర్ఎస్ శ్రేణులు శుక్రవారం ఉదయం కొబ్బరికాయలు కొట్టి భూమిపూజ చేయడంతో కొందరు కాంగ్రెస్ నాయకులు అడ్డుకున్నారు. దీంతో ఇరు వర్గాల మధ్య స్వల్ప తోపులాట జరిగింది. వెంటనే ఘటనస్థలికి చేరుకున్న దుబ్బాక సీఐ పీ.శ్రీనివాస్ ఇరు వర్గాలను సముదాయించే ప్రయత్నం చేశారు.శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా ఉండేందుకు దుబ్బాక,మిరుదొడ్డి,అక్బర్ పేట భూంపల్లి పోలీసులు, అదనపు భద్రత బలగాలతో బస్టాండ్ దుబ్బాకలోని పలు ప్రాంతాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసి పహారా కాస్తున్నారు. సిద్దిపేట ఏసీపీ మధు సంఘటన స్థలాన్ని పరిశీలించి ఇరువర్గాలను సముదాయించారు.విగ్రహాల ఏర్పాటుకు జిల్లా అధికారుల నుంచి ఎలాంటి అనుమతులు లేవని తేల్చి చెప్పారు. సుమారు పదిమందికి పైగా బీఆర్ఎస్ నాయకులపై కేసు నమోదు చేసినట్లు ఎస్ ఐ గంగరాజు తెలిపారు.

ఫార్మా ప్రొడ్యూసింగ్ ఆర్గనైజేషన్లతో సమావేశం

- జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి





నవతెలంగాణ-సిద్దిపేట కలెక్టరేట్

శుక్రవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో కృషి కల్ప ఫౌండేషన్ సీఈవో సీఎం పాటిల్‌తో కలిసి అక్కన్నపేట మండలంలోని మల్లంపల్లి గ్రామానికి చెందిన ప్రహర్ష, గండిపల్లి గ్రామానికి చెందిన ప్రసిద్ధ ఫార్మర్ ప్రొడ్యూసింగ్ ఆర్గనైజేషన్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కృషి కల్ప ఫౌండేషన్ సహకారంతో ప్రసిద్ధ ఫార్మర్ ప్రొడ్యూసింగ్ ఆర్గనైజేషన్లను బలోపేతం చేసేందుకు ప్రత్యేకంగా చర్యలు తీసుకోవడం కోసం ఈ రెండు ఎఫ్పీఓలతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించామని అన్నారు. ఎఫ్‌పీఓ లను బలోపేతం చేసేందుకు ఆధునిక సాంకేతిక నైపుణ్యాన్ని అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, దానిని ఉపయోగించుకొని వరి, పత్తి పంటలతో పాటు ఇతర వాణిజ్య పంటలను ఆధునిక పద్ధతిలో పండించి అధిక దిగుబడులను సాధించాలని అన్నారు. రైతులకు కృషి కల్ప ఫౌండేషన్ పండించిన పంటలకు నేరుగా ఎలా బిజినెస్ చేయాలో నేర్పిస్తుందని, ఒక ఏడాది పాటు ఎఫ్‌పీఓ లకు కొనుగోలు దారుల మధ్య అనుసంధానంగా పనిచేసి వ్యాపార మెలకువలు నేర్పిస్తుందని అన్నారు. ఇతర రాష్ట్రాల్లో మార్కెటింగ్‌లో విజయం సాధించిన ఎఫ్ పిఓ లను సందర్శించేందుకు విజ్ఞాన యాత్రలకు వెళ్లాలని అన్నారు. ఎఫ్‌పీఓ లోని సీఈవోలు అగ్రి ప్రొడక్ట్ మార్కెటింగ్ బిజినెస్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. హార్టికల్చర్, వ్యవసాయ శాఖ అధికారులు ఆయా గ్రామాల్లో ఏ ఏ పంటలు వేశారు, ఎన్ని ఎకరాల్లో వేశారు, ఎప్పుడు పంట చేతికి వస్తుందని వివరాలను ఎఫ్ పిఓ లకు అందించాలని ఆయా పంటలు, దిగుబడి అంచనాల మేరకు మార్కెటింగ్ కొరకు ప్రణాళికలు వేసేందుకు వీలవుతుందని అన్నారు. సీఎం పాటిల్ మాట్లాడుతూ ఎఫ్‌పిఓలను వ్యవసాయ ఉత్పత్తులకు కృషి, వాటిని నేరుగా కొనుగోలుదారులకు అమ్మితే అధిక లాభాలను పొందవచ్చని దిశగా ఎఫ్‌పిఓలకు కావలసిన వ్యాపార శిక్షణను అందించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఉత్పత్తులు క్వాలిటీగా ఉంటే వినియోగదారులను విశేషంగా ఆకర్షిస్తాయని ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి నాణ్యమైన ఉత్పత్తులను సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన అధికారి సువర్ణ, జిల్లా గ్రామీణాభివృద్ధిశాఖ అధికారి జయదేవ్ ఆర్య, డీఆర్డిఏ ఏపీడీలు, నాబార్డ్ డిడిఎం నిఖిల్ రెడ్డి, అక్కన్నపేట హార్టికల్చర్ ఆఫీసర్ కౌసల్య, ఏఈవోలు, ప్రహర్ష ప్రసిద్ధ ఎఫ్పిఓల చైర్మెన్లు, డైరెక్టర్లు, సీఈఓలు పాల్గొన్నారు.

ఘనంగా పోషకాహార వారోత్సవాలు



నవతెలంగాణ-బెజ్జంకి

మండల పరిధిలోని దాచారం అంగన్వాడీ కేంద్రాల్లో పోషకాహార వారోత్సవాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం చిన్నారులకు అక్షరభ్యాసం నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. ఏఎన్ఎం వినోద, అంగన్వాడీ కేంద్రాల ఉపాధ్యాయులు డీ.స్వరూప, పీ.స్వరూప, జే.పద్మ, వీఓలు సరోజన, స్రవంతి, ఆశా కార్యకర్త రేణుకా,మహిళలు పాల్గొన్నారు.

నవతెలంగాణ-బెజ్జంకి

మండల కేంద్రంలోని అంగన్వాడీల్లో పోషణ మాసం సందర్భంగా గర్భిణిలకు శుక్రవారం సీమంతాలు ఘనంగా నిర్వహించారు. అంగన్వాడీ అందజేస్తున్న పౌష్టికాహారాన్ని గర్భిణీలు సద్వినియోగం చేసుకోవాలని సీడీపీఓ సూపర్ వైజర్ నాగారాణి సూచించారు. అంగన్వాడీ ఉపాధ్యాయులు కనకలక్ష్మి, దార్ల కవిత, జయమ్మ, ఆశా కార్యకర్తలు, మహిళలు హజరయ్యారు.

నవతెలంగాణ-కొండపాక

పిల్లలకు పోషకాహారం అందిస్తే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని ఐసీడీఎస్ సీడీపీఓ రామ అన్నారు. కొండపాక మండలం దుద్దెడ అంగన్‌వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో శుక్రవారం పోషణ మాసం సందర్భంగా పోషకాహార సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం అందజేస్తున్న బాలామృతం సద్వినియోగం చేసుకోవాలన్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు ఉన్న ఆహారం తీసుకోవాలని తెలిపారు. బాలామృతంతో తయారుచేసిన వివిధ రకాల వంటకాలను పరిశీలించారు. కార్యక్రమంలో సూపర్వైజర్ ఇందిరా అంగన్‌వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు, తల్లులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నంగునూరు

గర్భవతులు, బాలింతలందరూ పౌష్టికాహారం తీసుకుంటే ఆరోగ్యంగా ఉంటారని నంగునూరు ఏఎన్ఎం రజిత సూచించారు. శుక్రవారం నంగునూరు మండల కేంద్రం బీసీ కాలనీ అంగన్వాడీ కేంద్రం 2వ,3వ,4వ,5వ,6వ లో పోషకాహార మాసోత్సవం నిర్వహించారు. అంగన్వాడీ టీచర్లు గాజర్ల ఇందిరా, ఎం.లక్ష్మి, రాజమల్లవ్వ, ఎన్.విమల, ఎస్.లక్ష్మిల అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఏఎన్ఎం మాట్లాడారు. గర్భవతులు, బాలింతలు, తల్లులు తీసుకోవాల్సిన ఆహార అలవాట్లను అంగన్వాడీ టీచర్లు అవగాహన కల్పించారు. ఆకు కూరలు, పాలు, పండ్లు, పప్పులు, గుడ్లు, క్యారెట్, బీట్ రూట్, బెల్లం, నిమ్మ, మునగ కాయలు తినాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు, ఆయాలు, పిల్లల తల్లిదండ్రులు, గర్భవతులు, బాలింతలు, కిషోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-సిద్దిపేటరూరల్

మహిళలకు సంపూర్ణ ఆహారం అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని గ్రామ కార్యదర్శి అరుణ అన్నారు. శుక్రవారం నారాయణరావుపేట మండల పరిధిలోని గుర్రాల గొంది అంగన్వాడీ కేంద్రం2లో పోషణ మాసం కార్యక్రమం నిర్వహించారు. గర్భిణీలకు, బాలింతలకు, పిల్లలకు పౌష్టికాహారాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భిణీ, పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా పుట్ట బోయె బిడ్డ నవజాత శిశువులు ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. ప్రభుత్వం ప్రతినెల అంగన్వాడీ కేంద్రం ద్వారా మహిళలకు, పిల్లలకు సంపూర్ణ ఆహారం అందిస్తున్నారని గ్రామంలో ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అంగన్వాడీ టిచర్ పిట్ల రేణుక, ఆశా వర్కర్, తల్లులు, గర్భిణీ స్త్రీలు తదితరులు పాల్గొన్నారు.










జర్నలిస్టు దినోత్సవ శుభాకాంక్షలు

1)కలము చేతబట్టి కదిలించు మనసును
వాస్తవంబులైన వార్త వ్రాసి
మంచి చెడులు తెలిపి మహినంత తిరుగాడు
జర్నలిస్టు గొప్ప జగతినందు

2)బాధలెన్నొ బడుచు ప్రజల బాగుకొరకు
దుష్ట పన్నగముల తొక్కిపెట్టి
కష్టపడుచురాసి కనులందు నిలుతురు
జనుల గుండె దరువు జర్నలిస్టు



-ఉండ్రాళ్ళ రాజేశం, కవి, సిద్దిపేట

విఘ్నేశ్వరుని దయతో విఘ్నాలన్ని తొలగాలి



- మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు

నవతెలంగాణ-సిద్దిపేట

జిల్లా ప్రజలకు మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీశ్ రావు వినాయక చవితి పర్వదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వినాయక చవితి పర్వదినాన్ని ప్రజలంతా కుటుంబసమేతంగా, భక్తి శ్రద్ధలతో నిర్వహించుకోవాలన్నారు. సకల కార్యాలకు ప్రథమ పూజ చేసేది, పూజించేది విగ్నేశ్వరున్నే అని చెప్పారు. విగ్నేశ్వరుని అనుగ్రహముతో విఘ్నాలు తొలిగి అన్నింటా శుభం చేకూరాలని ఆకాంక్షించారు. విగ్నేశ్వరుని దయతో ఎలాంటి విఘ్నాలు రాకుండా నిర్విఘ్నంగా అన్ని కార్యాలు నెరవేరాలని ప్రజలందరు సుభిక్షంగా ఉండాలని ఆ విగ్నేశ్వరుణ్ణి ప్రార్థించారు. ప్రతి ఒక్క ఇంటిలో మట్టి గణపతి ప్రతిమను పూజించాలన్నారు. మట్టి గణపతి పూజించడం ఎంతో శ్రేష్టమని " మట్టి గణపతే మహా గణపతి " అని చెప్పారు. పర్యావరణాన్ని పరిరక్షణతో దేవుణ్ణి పూజించాలని పిలుపునిచ్చారు.

ప్రభుత్వ పాఠశాలలో సర్వే నిర్వహించిన ఎస్ఎఫ్ఐ బృందం



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల మండలం కడవేరుగు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం ఎస్ఎఫ్ఐ చేర్యాల డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించినట్లు ఎస్ఎఫ్ఐ చేర్యాల డివిజన్ కార్యదర్శి తాడూరి భరత్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కడవేరుగు పాఠశాలలో చదువుకునే రాంసాగర్ విద్యార్థులకు బస్ సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారని బస్ సౌకర్యం కల్పించాలని కోరారు. ఖాళీగా ఉన్న స్కావెంజర్స్ పోస్టులను భర్తీ చేయాలన్నారు. డివిజన్ వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు.విద్యార్థుల సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు.ఈ కార్యక్రమంలో బండి అరవింద్, అత్తిని హారిక, తాడూరి భాను తదితరులు పాల్గొన్నారు.

మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ

- మున్సిపల్ చైర్మెన్ రాజమౌళి

నవతెలంగాణ-గజ్వేల్



గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని మున్సిపల్ కార్యాలయం వద్ద మున్సిపల్ చైర్మెన్ రాజామౌళి, పాలకవర్గం ఆధ్వర్యంలో ఘనంగా మట్టి వినాయకులను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపల్ ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. తయారు విగ్రహాల వల్ల కాలుష్యం పెరుగుతుందని, మట్టి విగ్రహాలను పూజించాలని కోరారు. తొమ్మిది రోజులపాటు నవరాత్రులు ఘనంగా నిర్వహించుకోవాలని అన్నారు. మట్టి వినాయకులను పూజించి పర్యావరణాన్ని పరిరక్షించుకుందామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నరసయ్య, మున్సిపల్ వైస్ చైర్మెన్ జక్కి ఉద్దీన్, కౌన్సిలర్స్, కో ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

గ్యాస్ కనెక్షన్ పేరుతో పైసా వసూల్



నవతెలంగాణ-అక్కన్నపేట

కేంద్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం ఉజ్వల పథకం కింద గ్రామాల్లో మహిళల పేరిట ఉచిత గ్యాస్ కనెక్షన్ అందిస్తోంది. అలా ఉచితంగా వచ్చిన గ్యాస్‌ను గ్యాస్ ఏజెన్సీల వారు వెయ్యి నుంచి రెండు వేల వరకు వసూలు చేసి కనెక్షన్ ఇస్తున్నారని బీఎస్పీ హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి వేల్పుల రాజు శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. అక్కన్నపేట మండల పరిధిలోని గ్యాస్ ఏజెన్సీ వారు పేద ప్రజల నుంచి ఇలా డబ్బులు వసూలు చేస్తూ మోసం చేస్తున్నారని ఆరోపించారు. దీనిపై కలెక్టర్ స్పందించి అట్టి గ్యాస్ ఏజెన్సీని రద్దు చేయాలని కోరారు. లేనిపక్షంలో ఏజెన్సీ ముందు ధర్నా కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు.

ఔట్సోర్సింగ్ పోస్టుల కొరకు దరఖాస్తులు స్వీకరణ

- జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి షేక్ అహ్మద్

నవతెలంగాణ-సిద్దిపేట కలెక్టరేట్

జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయం జిల్లా మైనార్టీ శాఖ ద్వారా తెలంగాణ మైనారిటీ గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాలల నందు ఖాళీగా ఉన్న బోదన సిబ్బంది, జూనియర్ లెక్చరర్, ఆర్ట్ టీచర్ పోస్టులను ఔట్ సోర్సింగ్ పద్ధతిని భర్తీ చేసేందుకు ధరఖాస్తులకు స్వీకరిస్తున్నామని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి షేక్ అహ్మద్ శుక్రవారం పత్రికా ప్రకటనలో తెలిపారు. అర్హత కలిగి ఆసక్తిగల అభ్యర్థులు తమ దరఖాస్తులను జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి, సిద్దిపేట కార్యాలయములో 2024 సెప్టెంబర్ 11వ తేదిన సాయంత్రం 5 గంటలలోగా సమర్పించగలరనీ, బాలికల పాఠశాల, కళాశాలకు మహిళల అభ్యర్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఖాళీల వివరాలు.. టీజీటీ- ఇంగ్లీష్-2 (జనరల్-1, మహిళ-1), మాథ్స్-1(మహిళ), పీజీటీ- జీవశాస్త్రం-2 (జనరల్-1, మహిళ-1), జూనియర్ లెక్చరర్ - మాథ్స్-1 (మహిళ), ఆర్ట్ టీచర్: ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ టీచర్- 1 (మహిళ). సంబంధిత సబ్జెక్టులో టీజీటీ పోస్టుకు గ్రాడ్యుయేట్‌తో పాటు బీఈడీ, పీజీటీ, జూనియర్ లెక్చరర్‌పోస్టుకు పోస్ట్ గ్రాడ్యుయేట్‌తో పాటు బీఈడీ పట్టా గల అభ్యర్థులు అర్హులన్నారు.

సమాజ మార్గదర్శకులు ఉపాధ్యాయులు

- పీపీఎల్ ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మెట్ల శంకర్

నవతెలంగాణ-మిరదొడ్డి



ఉపాధ్యాయులు సమాజ మార్గదర్శకులని ప్రోగ్రెసివ్ పేరెంట్ లీగ్ ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్చార్జి మెట్ల శంకర్ అన్నారు. శుక్రవారం ప్రోగ్రెసివ్ పేరెంట్ లీగ్ సిద్దిపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మిరుదొడ్డి మండలం అల్వాల సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్‌తో పాటు ఉపాధ్యాయులందరినీ శాలువ కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా మెట్ల శంకర్ మాట్లాడుతూ గురుకుల పాఠశాలలో మెరుగైన వసతులతో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు ఉన్నత స్థాయిలో స్థిరపడాలని సూచించారు. విద్యార్థులకు కలిగిన ఇబ్బందులను తమ వంతు బాధ్యతగా పరిష్కరించేందుకు తల్లిదండ్రుల కమిటీ సహకరిస్తుందన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ రఘునందన్ రావు మాట్లాడుతూ అల్వాల బాలుర గురుకుల పాఠశాలలో ఉన్న సమస్యలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను బోధిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీపీఎల్ జిల్లా అధ్యక్షులు గాజుల బాబు, జిల్లా సలహాదారులు సంజీవ్ ప్రతినిధులు ముకుందం, శ్రీనివాస్, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా గిరిబాబు

నవతెలంగాణ-కొమురవెల్లి



జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని సిద్దిపేట జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఎంపిక చేసిన ఉత్తమ ఉపాధ్యాయుల జాబితాలో మండలంలోని గురువన్నపేట ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న డి.గిరిబాబు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికయ్యారు. జిల్లా కేంద్రంలోని ఉపాధ్యాయ శిక్షణ కేంద్రంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఈ.శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సన్మాన కార్యక్రమంలో మాజీ మంత్రి సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీశ్ రావు మెమెంటో ఇచ్చి సన్మానం చేశారు. ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన డి.గిరిబాబును అభినందించిన వారిలో మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి, టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు షేక్ వలిహమ్మద్, జిల్లా ప్రధాన కార్యదర్శి తప్పెట్ల యాదగిరి, జిల్లా కార్యదర్శి కొడిపల్లి ప్రశాంత్ కుమార్, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బిక్షపతి, ప్రవీణ్ కుమార్ ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు

బైక్ అదుపు తప్పి వ్యక్తి మృతి

నవతెలంగాణ-మర్కుక్





బైక్ అదుపు తప్పి వ్యక్తి మృతి వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల కేంద్రమైన మర్కుక్ గ్రామ శివారులో గురువారం రాత్రి చోటు చేసుకుంది. మర్కుక్ పోలీసుల కథనం ప్రకారం మూడు చింతలపల్లి మండల పరిధిలోని నారాయణ పూర్ గ్రామానికి చెందిన మల్లేపల్లి చంద్రశేఖర్(34)గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రిలో బంధువులను పరామర్శించి, తిరుగు ప్రయాణం లో మార్గ మధ్యలో మర్కుక్ శివారులో బైక్ అదుపు తప్పి కింద పడి తీవ్ర గాయాలయ్యాయి. ఇది చూసిన స్థానికులు కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. దీంతో గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రి తరలించారు. మెరుగైన చికిత్స కోసం ఆర్వీఎం ఆసుపత్రి తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్లు తెలిపారు.పోస్టుమార్టం నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతిడి బార్య ధనలక్ష్మి పిర్యాదు మేరకు మర్కుక్ పోలిసులు కేసు నమోదు చేసుకున్నారు.

టీపీసీసీ అధ్యక్షులుగా మహేష్ కుమార్ గౌడ్ నియామకం పట్ల హర్షం

నవతెలంగాణ -నంగునూరు

తెలంగాణ రాష్ట్ర నాల్గోవ టీపీసీసీ అధ్యక్షులుగా మహేష్ కుమార్ గౌడ్ నియామకం పట్ల టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరి హర్షం వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఎమ్మెల్సీగా ఉన్న మహేష్ కుమార్ గౌడ్‌కు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద పీఠ వేసిందన్నారు. టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్గనైజేషన్‌గా మహేష్ కుమార్ గౌడ్ పని చేశారన్నారు. ఎన్ఎస్‌యూఐ పార్టీ ఆర్గనైజేషన్‌లో కూడా పని చేశారని గుర్తు చేశారు.

200 యూనిట్ల ఉచిత విద్యుత్‌కు మరో అవకాశం

నవతెలంగాణ-దుబ్బాక

మండలం	గృహజ్యోతికి అర్హులు	జీరో బిల్లులు
దుబ్బాక టౌన్.	6734	6719
దుబ్బాక రూరల్..	4852	4838
మిరుదొడ్డి..	4146	4119
అక్బర్ పేట భూంపల్లి..	5530	5500

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 'గృహజ్యోతి' (200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్) పథకానికి అర్హులైన వారి నుంచి అధికారులు మరోసారి దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. ఈ 'గృహజ్యోతి' పథకంలో భాగంగా నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు ప్రయోజనాన్ని అర్హులైన లబ్ధిదారులు పొందవచ్చును. ఈ పథకాన్ని అర్హులైన వారందరికీ అందించాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం మరోసారి అవకాశం కల్పిస్తుంది. ఈ ఏడాది మార్చి నెల నుంచి 200 యూనిట్ల లోపు విద్యుత్తును వినియోగించిన లబ్ధిదారులకు ఇదివరకే జీరో బిల్లులను జారీ చేయడం జరిగింది. ఈ ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుంది. అయితే వేసవిలో ఉక్కపోత తీవ్రత వల్ల ఫ్యాన్లు, కూలర్లు అధికంగా వాడారు. దీంతో ఎక్కువ యూనిట్లు వినియోగించినందున గృహజ్యోతి అర్హత పొంది ఉన్నవారికి కూడా బిల్లులు వచ్చాయి.

విద్యుత్ అధికారులు వెల్లడించిన వివరాలు ఇలా ఉన్నాయి...

దుబ్బాక విద్యుత్తు సబ్ డివిజనల్ కార్యాలయ పరిధిలో దుబ్బాక టౌన్ (9771) ,దుబ్బాక రూరల్ (6104) ,అక్బర్ పేట భూంపల్లి (6752) ,మిరుదొడ్డి (5437) గృహ విద్యుత్తు కనెక్షన్లు ఉన్నాయి. సగటున 20,873 మంది లబ్ధిదారులకు జీరో బిల్లింగ్ అందుతుండగా 98.57 శాతంగా జీరో బిల్లింగ్ శాతం అమలు జరుగుతోంది.

సవరణకు అవకాశం- ఏ డీ ఈ పాండరి



అభయహస్తం కింద దరఖాస్తు చేసుకున్న వారిలో కొంతమంది పలు కారణాలతో అర్హత సాధించలేకపోయారు. మరలా వీరు తెల్ల రేషన్ కార్డు, ప్రజాపాలన రసీదుల తో మున్సిప ల్ కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయాల్లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ప్రజాపాలన కేంద్రాల్లో అందిం చాలి. జీరో బిల్లుల అర్హత ఉన్నవారికి రాష్ట్ర ప్రభుత్వం మరో అవకాశం కల్పించింది. ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్నప్పటికీ.. తప్పిదాలు ఉంటే ఆన్ లైన్‌లో సరిచేసుకునే అవకాశం ఉంది. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది

- ఎమ్మెల్సీ రఘోత్తంరెడ్డి



నవతెలంగాణ-ములుగు

పీఆర్‌టీయూ ములుగు మండల శాఖ ఆధ్వర్యంలో మండల శాఖ అధ్యక్షులు వెంకట నరసింహారెడ్డి అధ్యక్షతన ములుగు ప్రయివేట్ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన పదవ తరగతి విద్యార్థుల ప్రతిభా పురస్కారాలు ములుగు మండలానికి విచ్చేసిన నూతన ఉపాధ్యాయుల మండలం నుంచి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు, పదోన్నతి పొందిన ఉపాధ్యాయులకు గురుపూజోత్సవం సందర్భంగా ఎంపికైన ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మాన నిర్వహించడం జరిగింది. ఈ సన్మాన కార్యక్రమానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండు లక్ష్మణ్ తో పాటు ముఖ్య అతిథిగా విచ్చేసిన శాసనమండలి సభ్యులు కూర రఘోత్తంరెడ్డి మాట్లాడుతూ సమాజంలో అన్ని వృత్తుల కన్నా ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని దేశ భవిష్యత్తును నిర్మించే అలుపెరుగని కార్మికుడు ఉపాధ్యాయుడని, సమాజంలో గౌరవించే వృత్తి ఉపాధ్యాయ వృత్తి అని రఘోత్తం రెడ్డి అన్నారు. ఉపాధ్యాయుల ఆకాంక్షల మేరకు ప్రభుత్వ పాఠశాలలకు పీఆర్‌టీయూ ప్రాతినిధ్యం మేరకు ఉచిత కరెంటును ఇవ్వాలని ఉత్తర్వులు ఇవ్వడం ఐదేళ్లుగా ప్రభుత్వ పాఠశాలలు పారిశుద్ధ్య కార్మికులు లేక ఇబ్బంది పడుతుంటే పారిశుద్ధ్య కార్మికుల నియమించే ఉత్తర్వులు ఇవ్వడం గౌరవ ముఖ్యమంత్రి ప్రభుత్వ విద్యా వ్యవస్థ పై ఉన్న శ్రద్ధకు నిదర్శనమని అన్నారు. పెద్ద ఎత్తున బదిలీలు పదోన్నతులు నిర్వహించి 20వేల మందికి పదోన్నతులు కల్పించిన గౌరవ ముఖ్యమంత్రి ప్రభుత్వ విద్యా వ్యవస్థ పటిష్టానికి నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు కు ఎంపికైన సింగన్న కూడా ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు క్రాంతి కుమారి ములుగు మండల శాఖ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ చేతుల మీదుగా సన్మానించడం జరిగింది. గుండు లక్ష్మణ్ మాట్లాడుతూ మండల శాఖ ఏ కార్యక్రమం నిర్వహించిన ఘనంగా నిర్వహిస్తుందని పెద్ద ఎత్తున బదిలీలు పదోన్నతులు పొందిన ఉపాధ్యాయులకు సన్మానించడం ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా ఈ కార్యక్రమంలో నిర్వహించడం గొప్ప విషయం అని తెలిపారు. రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి బీరల్లి కమలాకర్ రావు మాట్లాడుతూ విద్యా వ్యవస్థ పై చిత్తశుద్ధితో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఆర్టియు సిద్దిపేట జిల్లా శాఖ అధ్యక్షులు ఆదరాసుపల్లి శశిధర్ శర్మ, జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లు గారి ఇంద్రసేనారెడ్డి, మండల విద్యాధికారి ఏ ఉదయ భాస్కర్ రెడ్డి, మాజీ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు, మండల ఎంఎన్‌ఓ, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, నాయకులు, వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు

అందుబాటులో లేని వార్డెన్లపై చర్యలు చేపట్టాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దాసరి ప్రశాంత్ డిమాండ్
- అందుబాటులోని ఎస్సీ,బీసీ వసతి గృహా వార్డెన్లు
- తాళం వేసి దర్శనమిచ్చిన బీసీ వసతి గృహం



నవతెలంగాణ-బెజ్జంకి

వసతి గృహాల్లోని విద్యార్థులపై అశ్రద్ధ వహిస్తూ నిబంధనల ప్రకారం విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ అందుబాటులో లేని వసతి గృహాల వార్డెన్లపై సంబంధిత జిల్లాధికారులు తక్షణమే శాఖపరమైన చర్యలు చేపట్టాని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దాసరి ప్రశాంత్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎస్సీ, బీసీ వసతి గృహాలను ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దాసరి ప్రశాంత్ స్థానిక నాయకులతో కలిసి ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. విద్యార్థులకు అందజేస్తున్న భోజన వివరాలపై ప్రశాంత్ ఆరా తీశారు.అయా వార్డెన్లు వ్యవహరిస్తున్న తీరును తెలుసుకున్నారు.వార్డెన్లు విధుల్లో అలసత్వం వహిస్తూ అందుబాటులో ఉండడం లేదని దృష్టికి వచ్చిందని వెంటనే వారిపై చర్యలు చేపట్టాలని అధికారులకు ప్రశాంత్ విజ్ఞప్తి చేశారు. బీసీ వసతి గృహంలోని విద్యార్థులను పంపించి తాళం వేసి ఉండడంపై నాయకులు అసహనం వ్యక్తం చేశారు.మండల కార్యదర్శి బొమ్మిడి సాయి, జిల్లా నాయకులు బత్తుల అభి హజరయ్యారు.

అధికారులందరూ సమన్వయంతో విధులు నిర్వహించాలి

- వినాయక నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం
- వినాయక నిమజ్జనాలు శాంతియుతంగా నిర్వహించుకోవాలి
- ఆర్డీఓ బన్సీలాల్, ఏసీపీ పురుషోత్తం రెడ్డి



నవతెలంగాణ-గజ్వేల్ రూరల్

వినాయక నవరాత్రి ఉత్సవాలు అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలని ఆర్డీఓ బన్సీలాల్, ఏసీపీ పురుషోత్తం రెడ్డి అన్నారు. శుక్రవారం గజ్వేల్‌లో ఆర్డీఓ కార్యాలయంలో వినాయక ఉత్సవ కోఆర్డినేషన్ కమిటీ వినాయక నిమజ్జనానికి కావలసిన ఏర్పాట్ల గురించి సమీక్ష నిర్వహించారు.అనంతరం నిమజ్జనం జరిగే నిమజ్జన ప్రాంతంలో బారికేటింగ్, లైటింగ్, డ్రింకింగ్ వాటర్, పబ్లిక్ అడ్రెస్సింగ్, వినాయకుడు వెళ్లే రూట్ మ్యాప్ తదితర అంశాల గురించి చర్చించుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినాయక నిమజ్జనం జరిగే ప్రదేశాలు పాండవుల చెరువు, ఊర చెరువు ప్రజ్ఞాపూర్ ,బడి చెరువు ముత్రాజపల్లి, సందర్శించామన్నారు. వినాయకులు వెళ్లే రూటు చాలా క్లియర్ గా ఉండే విధంగా చూడాలని అధికారులకుసూచించారు. వివిధ డిపార్ట్మెంట్ అధికారులు సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించలన్నారు. శాంతియుత ప్రశాంతమైన వాతావరణంలో నిమజ్జన కార్యక్రమం నిర్వహించాలని పేర్కొన్నారు. పోలీస్ డిపార్ట్మెంట్ తరఫున వినాయక నిమజ్జనం రోజుల్లో ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. వినాయక మండపాల ఆర్గనైజర్లు కార్యవర్గ సభ్యులు వివిధ డిపార్ట్మెంట్ అధికారుల సిబ్బంది సూచనలు సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రావణ్ కుమార్,సీఐ బి.సైదా ఉన్నారు.

జ్యూట్ బ్యాగుల తయారీని సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-కోహెడ



యూనియన్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ సిద్దిపేట ఆధ్వర్యంలో జ్యూట్ బ్యాగుల తయారీని నిరుద్యోగ యువతీ, యువకులు సద్వినియోగం చేసుకోవాలని డైరెక్టర్ రాజలింగం అన్నారు. శుక్రవారం మండలంలోని బస్వాపూర్ గ్రామంలో స్వయం ఉపాధి శిక్షణ సంస్థ సిద్దిపేట ఆధ్వర్యంలో జ్యూట్ బ్యాగుల ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2016లో స్థాపించబడి ఇప్పటివరకు వివిధ విభాగాల్లో 4 వేల మందికిపైగా ఉచిత శిక్షణ కార్యక్రమాలు నిర్వహించామన్నారు. స్త్రీలకు బ్యూటీ పార్లర్ మేనేజ్మెంట్, మగ్గం వర్క్స్, జ్యూట్ బ్యాగుల తయారీలాంటి వాటిలో శిక్షణ ఇస్తున్నామన్నారు. అలాగే పురుషులకు సీసీ కెమెరాల రిపేరింగ్, ఏసీ రిపేరింగ్, టూ వీలర్ రిపేరింగ్, ఫోటో వీడియోగ్రఫీ లాంటి వాటిలో శిక్షణ ఇప్పించి సర్టిఫికెట్లు ఇస్తున్నట్లు తెలిపారు. అలాగే వారికి అవసరమైన బ్యాంకు రుణ సౌకర్యాలు ఇప్పించే ప్రయత్నం కూడా చేసి యువతి యువకులు స్వయం ఉపాధి పొందే విధంగా కృషి చేస్తున్నామన్నారు. 30 రోజులపాటు ఉచిత భోజన వసతి కల్పించి శిక్షణ ఇస్తున్నామని, దీనిని గ్రామీణ ప్రాంత యువతి యువకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జె.తవుడు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సబ్ రిజిస్టర్ పై చిందులు వేసిన మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి

నవతెలంగాణ-చేర్యాల



చేర్యాల మున్సిపాలిటీ పరిధిలోని 984, 985,987 సర్వేనెంబర్ లోని ఓ ప్లాటు కోర్టు కేసులో ఉండగా అట్టి ప్లాటును రిజిస్ట్రేషన్ చేయాలని శుక్రవారం స్థానిక సబ్ రిజిస్టర్ కార్యాలయానికి వెళ్లిన జనగామ జిల్లా డీసీసీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి చేర్యాల సబ్ రిజిస్టర్ మనోహర్ పై చిందులు వేస్తూ దుర్భాషలు ఆడారని సీపీఐ(ఎం) సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి ఆరోపించారు. చేర్యాల మండల కేంద్రములోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటుచేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సబ్ రిజిస్ట్రారు కార్యాలయంలో అందరు చూస్తూ ఉండగానే సబ్ రిజిస్టర్ మనోహర్ పై ప్రతాప్ రెడ్డి బెదిరించే ప్రయత్నం చేశారని, అధికార పార్టీ నాయకుడు అయి ఉండి అక్రమ పద్ధతుల్లో రియల్ ఎస్టేట్ దందా నడుపుతూ తగాదాలలో ఉన్న (కోర్టు కేసులలో)ఉన్న భూములను కొనుగోలు చేస్తూ అధికారులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారంటే ప్రజలను, తమ కార్యకర్తలను కూడా ఏ రకంగా ఇబ్బందులు పెడుతున్నాడో ప్రజలు ఆలోచించాలని అన్నారు. శుక్రవారం సాయంత్రం స్థానిక సబ్ రిజిస్టర్ కార్యాలయంలో 2 గంటల నుంచి 4 వరకు జరిగిన రిజిస్ట్రేషన్ ఘటనలను సీసీ ఫుటేజ్ లను పరిశీలించాలని, అలాగే విధి నిర్వహణలో ఉన్న సబ్ రిజిస్టర్ మనోహర్ ను కొమ్మూరి నివాసనికి పిలిపించుకుని ఒప్పందం కుదుర్చుకున్న కొద్ది సమయంలోనే తిరిగి సబ్ రిజిస్టర్ కార్యాలయానికి వెళ్లిన కొమ్మూరి ప్రతాప్ రెడ్డి రిజిస్ట్రేషన్ చేయించుకోవడం జరిగిందని ఆరోపించారు. ఇట్టి రిజిస్ట్రేషన్ పై పూర్తి స్థాయిలో విచారణ జరిపి సబ్ రిజిస్టర్ మనోహర్, కొమ్మూరి ప్రతాప్ రెడ్డి పై విచారణ జరిపి కేసు నమోదు చేసి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మల్లారెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో, సీపీఐ(ఎం) పార్టీ మండల కార్యదర్శి కొంగరి వెంకట్ మావో, పట్టణ కార్యదర్శి రాళ్లబండి నాగరాజు, జిల్లా కమిటీ సభ్యులు బండకింది అరుణ్ కుమార్, పార్టీ సీనియర్ నాయకులు ముస్త్యాల ప్రభాకర్, ఎర్రబోసు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టులకు ఘన సన్మానం

నవతెలంగాణ-కొండపాక

క్రియేటివి టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కొండపాక మండలం సిరసనగండ్ల ఉన్నత పాఠశాలలో శుక్రవారం జర్నలిస్ట్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులను సత్కరించారు. విద్యార్థులకు నేటి సమాజంలో విలేఖరుల పాత్ర" అనే అంశం మీద ఉపన్యాసపోటి నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు లింగ శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి ముక్క రమేష్‌తో మాట్లడుతూ విలేకరులకు సమాజానికి దిక్సూచి వంటి వారని సమాజంలో నిజాన్ని నిర్భయంగా సమాజానికి తెలియజేస్తారన్నారు. సమాజానికి రెండు కళ్ళ లాంటి వంటివారన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెద్ది విఠల్ మాట్లాడుతూ విలేకరులు ప్రతి వ్యక్తి ఉదయం లేవగానే పేపర్, టీవీ న్యూస్ చూసే దినచర్య ప్రారంభిస్తారన్నారు. ఉపన్యాస పోటీలో ప్రథమ బహుమతి పాశం నక్షత్ర, ద్వితీయ బహుమతి ఇరుకుల హేమ తృతీయ బహుమతి పుల్ల ఐశ్వర్య పొందారు. ఈ కార్యక్రమంలో సభ్యులు దయానంద్, సరస్వతీ, కిష్టారెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నవతెలంగాణ -ములుగు

ప్రజల కోసం నిరంతరం కష్టపడే ఏకైక వ్యక్తి జర్నలిస్ట్ అని రోటరీ క్లబ్ ఆఫ్ గజ్వేల్ అధ్యక్షుడు సామల నరసింహారెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన ములుగు కెఎంఆర్ ఫంక్షన్ హాల్ లో అంతర్జాతీయ జర్నలిస్ట్ డే సందర్భంగా రోటరీ క్లబ్ ఆఫ్ గజ్వేల్ ఆధ్వర్యంలో జర్నలిస్టులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజల సమస్యలను ప్రభుత్వానికి తెలిసేలా ఒక జర్నలిస్టు తోనే సాధ్యమవుతుందన్నారు. ఇలాంటి వారిని సన్మానించడం నాకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలోని సెక్రటరీ శ్రీనివాస్ గౌడ్, ట్రెజరర్ సాయి రెడ్డి, కొడాలి చంటి, జగదీశ్వర్, చైర్మెన్ కరుణాకర్ రెడ్డి, పూర్వ అధ్యక్షులు, రోటరీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - సిద్దిపేట

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జర్నలిస్టులడే సందర్భంగా జర్నలిస్టులను కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ ఘనంగా సన్మానించారు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో జర్నలిస్టులను సన్మానించి, మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు వారిదిగా ఉండేది దినపత్రికలు అన్నారు. సమాజంలో సమస్యల పరిష్కారంలో విలేకరుల పాత్ర ఎంతో గొప్పదన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అత్తు ఇమామ్, గోపికృష్ణ, యాదగిరి, బొమ్మల యాదగిరి, లక్ష్మి, కళిముద్దీన్, షాబుద్దీన్, పాల్గొన్నారు.

నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

సమాజంలో జర్నలిస్టు వృత్తి విలువలతో కూడినదని జర్నలిస్టుల పాత్ర సమాజానికి ఎంతో విలువైనదని బీజేపీ ఓబీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బైరి శంకర్, విద్యారణ్య ఆవాస విద్యాలయం జోనల్ ఇన్చార్జి కాటం రవీందర్‌లు అన్నారు. జాతీయ జర్నలిస్టు డే ను పురస్కరించుకొని శుక్రవారం సిద్దిపేట అర్బన్ ప్రెస్ క్లబ్ వద్ద అర్బన్ జర్నలిస్టులను సన్మానించారు. అనంతరం తడకపల్లిలోని విద్యారణ్య ఆవాస విద్యాలయంలో విద్యాలయ సిబ్బంది ఆధ్వర్యంలో జర్నలిస్టును సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టుల పాత్ర కీలకమైనదని అన్నారు. ఎన్నో కష్టాలకు నష్టాలకు ఇబ్బందులకు ఓర్చుకుంటూ జర్నలిజం వృత్తిని నిర్వర్తిస్తున్న జర్నలిస్టుల సేవలు మరువలేని అని అన్నారు. కార్యక్రమంలో ఆవాస విద్యాలయం చైర్మెన్ కొమురవెల్లి శేఖరం, సరస్వతి శిశు మందిర్ ప్రధానోపాధ్యాయులు నరేష్, అకాడమిక్ ఇన్చార్జి విజయలక్ష్మి, ప్రధానోపాధ్యాయులు నవీన్, అర్బన్ జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.









ప్రశాంతంగా గణేష్ నవరాత్రులు నిర్వహించుకోవాలి

- రాయపోల్ ఎస్ఐ విక్కుర్తి రఘుపతి



నవతెలంగాణ-రాయపోల్

రాయపోల్ మండలంలో ప్రజలు ప్రశాంత వాతావరణంలో గణేష్ నవరాత్రులు నిర్వహించుకోవాలని రాయపోల్ ఎస్ఐ విక్కుర్తి రఘుపతి సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు గణేష్ నవరాత్రి పండగను ప్రశాంతంగా, సంతోషంగా నిర్వహించుకోవాలని పోలీస్ శాఖ తరుపున కోరుతున్నామని అన్నారు. భక్తి శ్రద్ధలతో పండగ జరుపుకోవాలని, అందుకు పోలీసులకు, ప్రజలకు మండపం నిర్వాహకులు సహకరించాలన్నారు. పోలీస్ వారి సూచనలు ప్రతి ఒక్కరు ముఖ్యంగా మండపాల నిర్వాహకులు పాటిస్తూ శాంతి భద్రతలను కాపాడే విషయంలో సహకరించాలన్నారు. మండపాల ఏర్పాటు గురించి, ఏ రోజు ఎక్కడ నిమజ్జనం నిర్వహించుచున్నారు ముందుగా పోలీసులకు సమాచారం ఇస్తే బందోబస్త్ ఏర్పాటు చేస్తామన్నారు. ట్రాఫిక్ అంతరాయం కలిగే ప్రాంతాల్లో మండపాలు వేయకూడదన్నారు. హారతి, లైటింగ్ లాంప్స్, విద్యుత్ ఉపకరణాలు కారణంగా అగ్ని ప్రమాదాలు తలెత్తకుండా జాగ్రత్తపడాలని సూచించారు. మండపాల వద్ద డీజెలకు అనుమతి లేదని, మైకులు స్పీకర్లు మాత్రమే పెట్టుకోవాలని, కమిటీ సభ్యులు మండపాల వద్ద ప్రతిరోజు ఇద్దరు అందుబాటులో ఉండాలన్నారు.గణేష్ మండపాల వద్ద అసాంఘిక కార్యక్రమలు చేయకూడదన్నారు. మండపాల వద్ద అగ్నిప్రమాదల నివారణ కోసం ఫైర్ సేఫ్టీలో భాగంగా ఇసుక బకెట్లు, డ్రమ్ముల్లో నీళ్ల అందుబాటులో ఉంచుకోవాలన్నారు. నిమజ్జనం చేసే మండపాల వద్ద పూజ జరిగే సమయాల్లో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా నిర్వాహకులు, కమిటీ సభ్యులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పోలీసులు తెలిపిన నిబంధనల ప్రకారం ప్రశాంత వాతావరణంలో గణేష్ నవరాత్రులు సంతోషాలతో నిర్వహించుకోవాలన్నారు.

రసాయనరంగులు వద్దు మట్టి వినాయకుడే ముద్దు

నవతెలంగాణ- గజ్వేల్



గజ్వేల్ మండల పరిధిలోని కొడకండ్ల గ్రామంలో రసాయనాలు వద్దు.. మట్టి వినాయకుడే ముద్దు.. అనే నినాదంతో ముందుకు నడుస్తూ.. పర్యావరణాన్ని పరిరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరు తీసుకోవాలని జన విజ్ఞాన వేదిక గజ్వేల్ అధ్యక్షులు మధునాల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. సాంప్రదాయ పండుగలను రసాయన రంగులతో కాకుండా పర్యావరణాన్ని మేలు చేసే మట్టి వినాయకులే నెలకొలపాలని తెలిపారు. రసాయన రంగులతో కూడిన గణనాధుల విగ్రహాల వల్ల నిమజ్జనం రోజు చెరువులు, వాగులు, జలాశయాల్లో నీరు కలుషితం అవుతుందన్నారు. అదేవిధంగా జలకాలుష్యం వలన జీవకోటికి చర్మవ్యాధులు, నాడీ సంబంధ వ్యాధులు, క్యాన్సర్, దృష్టిలోపాలు, దీర్ఘకాలిక వ్యాధులు సంక్రమించే అవకాశాలు ఉన్నాయి. గజ్వేల్ మండలం కొడకండ్ల విద్యార్థుల సమక్షంలో బంక మట్టి, వేదురు, కొబ్బరి పీచుతో, సహజ సిద్ధమైన, సాంప్రదాయ బద్ధమైన వినాయకులను చేసి, ఇంట్లో కూడా వాటిని ప్రతిష్టించి, చుట్టుపక్కల వారికి అందించడం జరిగింది. ఇలాంటివినాయకులు నిమజ్జనం రోజు నీటిలో తొందరగా కరిగి, పర్యావరణ చేటు నుంచి ధరిత్రికి రక్షణ లభిస్తుంది. ప్రతి ఒక్కరూ ఈ నవరాత్రులలో మట్టి వినాయకుడిని ప్రతిష్టించి పర్యావరణ పరిరక్షణలో బాధ్యతగా భావించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయులు, అంగన్వాడి టీచరు, ఆయాలు, విద్యార్థులు పాల్గొన్నారు.


ఐసెట్ ధ్రువపత్రాల పరిశీలన ప్రారంభం

నవతెలంగాణ-నంగునూరు



ఎంబీఏ,ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశం కోసం ఐసెట్‌లో అర్హత సాధించి స్లాట్ బుక్ చేసుకున్న విద్యార్థులకు రాజగోపాల్ పేట ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో శుక్రవారం సర్టిఫికెట్ల పరిశీలన ప్రక్రియ ప్రారంభమైనట్లు కళాశాల ప్రిన్సిపల్ ఎ.గోవర్ధన్ తెలిపారు. వెరిఫికేషన్ కు అన్ని సర్టిఫికేట్‌లు ఒరిజినల్ చూపిస్తూ ఒక జిరాక్స్ సెట్ సమర్పించాలని అన్నారు. 8వ,9వ తేదీల్లో కూడా కొనసాగుతుందన్నారు. ధృవపత్రాల పరిశీలనకు 285 మంది హాజరైనట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.

డాక్టర్ వడ్డేపల్లి కృష్ణ మరణం సాహితీ లోకానికి తీరనిలోటు



నవతెలంగాణ-సిద్దిపేట

రచయితగా, సినీ గేయ రచయితగా, దర్శకులుగా పలు విధాలుగా కృషిచేసిన ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ వడ్డేపల్లి కృష్ణ మరణం సాహితీ రంగానికి తీరనిలోటని సిద్దిపేట కవులు తెలిపారు. అనారోగ్యం కారణంగా శుక్రవారం హైదరాబాదులో మరణించిన వడ్డేపల్లి కృష్ణ రాజన్నసిరిసిల్ల ప్రాంతానికి చెందినవాడు. బాల సాహిత్యంలో విశేష కృషి చేస్తూ పలు సందర్భాల్లో సిద్దిపేటలో జరిగిన కార్యక్రమాల్లో పాల్గొన్న సందర్భం కవులు గుర్తు చేసుకున్నారు. అనేక ప్రక్రియల రచనల ద్వారా సాహిత్యంలో పేరు గడించారు. రాష్ట్రస్థాయి కార్యక్రమాలే కాకుండా, అమెరికాలో కూడా పలు సాహితీ కార్యక్రమాల్లో పాల్గొన్న డాక్టర్ వడ్డేపల్లి కృష్ణ మరణం తీరని లోటని సిద్దిపేట కవులు ఐతా చంద్రయ్య, ఎన్నవెల్లి రాజమౌళి, ఉండ్రాళ్ల రాజేశం, వరుకోలు లక్ష్మయ్య, సింగీతం నరసింహారావు, బస్వ రాజ్ కుమార్, కోణం పరశురాములు, డాక్టర్ సుధాకర్, కాల్వ రాజయ్య, ఆదిమూలం చిరంజీవి, తిరుపతి తెలిపారు.


రాష్ట్రస్థాయి పోటీలకు సాయి జీడీఆర్ పాఠశాల విద్యార్థులు ఎంపిక



నవతెలంగాణ-గజ్వేల్

సెప్టెంబర్ ఆరవ తేదీ గజ్వేల్ పట్టణంలోని సెయింట్ మేరీస్ విద్యానికేతన్ పాఠశాలలో శుక్రవారం రాష్ట్రస్థాయి క్రీడలకు విద్యార్థుల ఎంపిక చేశామని సాయి జి డి ఆర్ పాఠశాల ప్రిన్సిపాల్ సోమేశ్వర్ రెడ్డి తెలిపారు. జరిగినటువంటి రాష్ట్రస్థాయి జూనియర్ స్థాయి బేస్బాల్ ఎంపికలలో సాయి జీడిఆర్ పాఠశాలకు చెందినటువంటి 16 మంది విద్యార్థులు. ఈనెల 14వ తేదీ నుంచి 16వ తేదీ వరకు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని నిర్మల్ పట్టణంలో జరుగుతున్నటువంటి రాష్ట్రస్థాయి బేస్బాల్ పోటీలకు ఎంపికయ్యారన్నారు. సంగీత, ప్రిన్సిపల్ సుధాంస్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు రాజశేఖర్ రెడ్డి, హారిక బషీర్, యాకూబ్ పాలొన్నారు.


మట్టి వినాయక విగ్రహాల పంపిణీ



నవతెలంగాణ-మద్దూరు

మట్టి వినాయక విగ్రహాలను పూజించి పర్యావరణాన్ని కాపాడాలని మద్దూరు ఎంపీడీవో రామ్మోహన్ కోరారు. ఈ సందర్భంగా మండలంలోని రేబర్తి గ్రామపంచాయతీ కార్యాలయంలో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ రేబర్తి గ్రామ ప్రజలు ప్రజలు ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్, కృత్రిమ రంగుల వలన తయారుచేసిన వినాయకుల విగ్రహాలను చెరువుల్లో నిమజ్జనం చేయడం వల్ల చెరువులు, నదులు కలుషితం అవుతాయని తెలిపారు. మట్టి వినాయక విగ్రహాలను తయారు చేసుకొని పూజలు చేస్తే పర్యావరణాన్ని కాపాడిన వారు అవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మాధవ్ జాదవ్, అంగన్వాడీ కార్యకర్తలు జ్యోతి, నిర్మల, ఆశా కార్యకర్తలు యశోద, కవిత, కనకలక్ష్మి స్వయం సహాయక అంగాల మహిళలు జయమ్మ, సవిత, ఫీల్డ్ అసిస్టెంట్ ఐలయ్య, గణేష్ ఉత్సవాల కమిటీ మెంబర్స్, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.


అరుదైన చిన్న పది పైసలతో అద్భుత గణనాథుడు



నవతెలంగాణ- గజ్వేల్

వినాయక చవితి సందర్భంగా ఆనాటి చిన్న పది పైసలు కంటికి కనిపించని 1988 సంవత్సరం నాటి అరుదైన నాణాలను ఉపయోగించి అత్య అద్భుతంగా గణపతి రూపాన్ని రూపొందించి రామకోటి కార్యాలయంలో ఆవిష్కరించి ప్రత్యేక పూజలు చేశారు. గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యకులు, భక్తిరత్న, కళారత్న, సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు చిత్రీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆ భవంతుడు నాకు కల్పించిన ఈ కళతో గత 30 ఏళ్ల నుంచి ఎన్నో రకాల చిత్రాలు చిత్రించానన్నాడు. ఈ నాణాలు ఇప్పుడు మనకు దొరకవన్నారు. తొలి పూజలు అందుకునే గణనాతుడు 9రోజుల పాటు పూజిస్తారన్నారు. భక్తులు చూసి ఆనందపరవశమయ్యారు. ఇలాంటివి ఎప్పుడో చిన్నప్పుడు చూసాము ఇప్పుడు రామకోటి రామరాజు చిత్రించిన చిత్రం రూపకంగా గణనాథుణ్ణి చూడడం మా అదృష్టమని కొనియాడారు. భక్తులు అద్దాల మందిరానికి వచ్చి తిలకించి తరించారు.

జిల్లాస్థాయి బేస్ బాల్ సెలక్షన్స్



నవతెలంగాణ-గజ్వేల్ రూరల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని సెయింట్ మేరీస్ విద్యానికేతన్ హై స్కూల్లో సిద్దిపేట జిల్లా స్థాయి బేస్ బాల్ జట్టుకు సెలక్షన్స్ జరిగాయి. శుక్రవారం జిల్లావ్యాప్తంగా 47 మంది బాలికలు 75 మంది బాలురు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా బేస్ బాల్ అధ్యక్షులు నిమ్మ రంగారెడ్డి మాట్లాడుతూ.. ప్రతిభ చూపిన క్రీడాకారుల్లో 18 మంది బాలికలను 18 మంది బాలురు ని ఎంపిక చేశారన్నారు. ఎంపిక చేసిన విద్యార్థులు ఈనెల 14వ,15వ, 16వ తేదీల్లో నిర్మల్ జిల్లాలో రాష్ట్రస్థాయి పోటీలకు వెళ్లడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బేస్ బాల్ సెక్రెటరీ మధు యాదవ్ సెక్రెటరీ ప్రవీణ్ గౌడ్, పాఠశాల ప్రిన్సిపల్స్ కాటారాయప్ప, విజయపాల్ రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ రవికుమార్, పీఈటీలు వెంకటేశ్వర్లు, విజయరేఖ, రాజశేఖర్, మమత, విట్టల్, విజయ్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

సెయింట్ మేరీస్‌లో వినాయక చవితి వేడుకలు



నవతెలంగాణ-గజ్వేల్ రూరల్

సెయింట్ మేరీస్ విద్యానికేతన్ హై స్కూల్లో విద్యార్థులు ఉపాధ్యాయులు వినాయక చవితి వేడుకలను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం విద్యార్థులు వినాయకుడి వేషధారణలతో వచ్చి ముందస్తుగా పండుగను నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ కాటారాయప్ప మాట్లాడుతూ ఏ శుభకార్యం ప్రారంభించిన మొదటిగా వినాయకుని పూజ చేసిన తర్వాతనే కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. విద్యార్థులకు ప్రతి పండగలను పాఠశాలలో నిర్వహించి వాటి ప్రాధాన్యత తెలియజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపల్ రవికుమార్, భాగ్యలక్ష్మి, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.


మట్టి గణపతి తయారీ పై అవగాహన



నవతెలంగాణ-కొండపాక

మట్టి గణపతిని పూజించి పర్యావరణాన్ని రక్షించాలని ఉద్దేశంతో కుకునూరుపల్లి మండలం తిప్పారం ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం మట్టి గణపతి తయారీపై విద్యార్థులకు ఉపాధ్యాయులు అవగాహన కల్పించారు. పీఓపీతో తయారుచేసిన గణపతిల వల్ల పర్యావరణం దెబ్బతింటుందని మట్టితో చేసిన గణపతిలనే తయారుచేసి పూజించాలని ఈ సందర్భంగా విద్యార్థులకు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సిహెచ్ రవి, ఉపాధ్యాయులు రామకృష్ణారెడ్డి, మాధురి విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

శుభం గణేష్ చిత్రం ఆవిష్కరించిన రుస్తుం



నవతెలంగాణ-సిద్దిపేట

సుప్రసిద్ధ చిత్రకారులు రుస్తుం వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం స్థానిక రుస్తుం ఆర్ట్ గ్యాలరీలో 'శుభం గణేషం' క్యాన్వాస్ చిత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండుగలు, సంస్కృతి, సంప్రదాయాలను కళావంతం చేస్తాయని, ముందు విఘ్నేశ్వరుని పూజించి విఘ్నాలను తొలగించుకొని శుభకార్యాలు ప్రారంభిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఏఎఫ్ అధ్యక్షురాలు జులేఖరుస్తుం, నైరూప్య చిత్రకారుడు సహీంరుస్తుం, రూబినారుస్తుం, మహ్మద్ సాధిక్, ఎండి రహీమ్, తదితరులు పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ పంపిణీ



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని మల్లన్న సాగర్ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ఆర్ అండ్ ఆర్ కాలనీలో తలకొక్కుల చంద్రకళ లక్ష్మణ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 6 వ తరగతి నుంచి 10 వ తరగతి వరకు విద్యార్థిని విద్యార్థులకు సైన్స్ ల్యాబ్ కు సంబంధించిన మైక్రోస్కోప్, ల్యాబ్ పరికరాలు లైబ్రరీ పుస్తకాలు విరాళంగా అందచేశారు. కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మెన్ తలకొక్కుల లక్ష్మణ్, కోశాధికారి టీ.దుర్గా ప్రసాద్, కార్యదర్శి టీ.మధు సూధన్, ప్రధానోపాధ్యాయులు ఎండి కరీముద్దీన్, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు సత్కారం



నవతెలంగాణ-బెజ్జంకి

జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన జ్యోతి, రేణుక, వి.భరత్ రెడ్డి, ఓనగయ్య, నజీర్, ఎ. రవీందర్ రెడ్డిని శుక్రవారం డీటీఎఫ్ మండల బృందం శాలువ కప్పి సత్కరించారు. మండలాధ్యక్షుడు పుల్లూరీ ప్రభాకర్, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ బోనాల రాజేందర్, రాష్ట్ర కౌన్సిలర్ బీవీ ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

జర్నలిస్టులే సమాజ మార్గదర్శకులు

- బండారు రామ్మోహన్ రావు
- జర్నలిస్టులు నిజాన్ని నిర్భయంగా రాయాలి



నవ తెలంగాణ -గజ్వేల్

జర్నలిస్టులే సమాజ మార్గదర్శకులని సీనియర్ పాత్రికేయులను ఆదుకోవడం ప్రభుత్వం యొక్క బాధ్యత అన్నారు. రోటరీ క్లబ్ ఆఫ్ గజ్వేల్ సెంటర్ ఆధ్వర్యంలో గజ్వేల్ ప్రెస్ క్లబ్ ,గజ్వేల్ మున్సిపల్ మాజీ చైర్మెన్ గాడి పల్లి భాస్కర్ ఆధ్వర్యంలో జర్నలిస్టు డే కార్యక్రమం నిర్వహించారు. గజ్వేల్ తొలి తరం జర్నలిస్టుగా బండారు రామ్మోహన్ రావు నీ సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 49 ఏళ్ల జర్నలిస్ట్ జీవితాన్ని రాజకీయ విశ్లేషకులుగా టీవీ కార్యక్రమాల ద్వారా ఇంకా కొనసాగిస్తున్నట్లు తెలిపారు. నాడు నిజాలు రాయకుంటే ప్రజలు విమర్శించేవారని నేడు ఏది రాసిన ప్రజలు చూసి చూడనట్లు ఉంటున్నారన్నారు. సభ అధ్యక్షత వహించిన అడ్వకేట్ రమణ మాట్లాడుతూ జర్నలిస్టులు తమ సొంతం కోసం వార్తలు రాయరని సమాజ హితం కోసం నిరంతరం వార్తలు రాస్తారని ఎవరైనా కేసులు వేస్తానని అంటే తాను వద్దన్నట్లు తెలిపారు. రోటరీ క్లబ్ అధ్యక్షులు కృష్ణ మాట్లాడుతూ జర్నలిస్టులో ఐక్యంగా పోరాటం చేసి జర్నలిస్టుల హక్కులను కాపాడుకోవాలని అన్నారు. బింగి స్వామి మాట్లాడుతూ జర్నలిస్టుల జీవితం ప్రారంభమై జర్నలిస్టుగానే ముగిస్తుందని, ఇతర రాష్ట్రాల్లో ఇచ్చినట్టు జర్నలిస్టు పెన్షన్స్ స్కీం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో నవీన్ మహిపాల్ రెడ్డి నరేష్ రమేష్, సిద్దల రవి, చిన్ని కృష్ణ తదితరులు పాల్గొన్నారు. మున్సిపల్ చైర్మెన్ గాడి పల్లి భాస్కర్ ఇంట్లో జరిగిన జర్నలిస్టు డే కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మెన్ నరేందర్ రెడ్డి, వైస్ చైర్మెన్ మున్సిపల్ మాజీ చైర్మెన్ మాజీ కౌన్సిలర్ తదితరులు, జర్నలిస్టులు సన్మానం చేశారు.

బాధిత కుటుంబాలకి ఆర్థిక సాయం

మృతిడి కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-మర్కుక్




మండల పరిధిలోని చేబర్తి గ్రామానికి చెందిన ఆటో యూనియన్ సభ్యులు చాట్లపల్లి కుమార్ (46) అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. శుక్రవారం గణేష్ పల్లి, అంగడికిష్టాపూర్, చేబర్తి, నర్సన్నపేట, ఆటో యూనియన్ నాయకులు భాదిత కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5 వేల ఆర్థికసహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ సభ్యులు, తదితరులు న్నారు.



మండల పరిధిలోని చేబర్తి గ్రామానికి చెందిన చాట్లపల్లి కుమార్ (46) అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు.గురువారం వంటి మామిడి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ బబ్బూరి రాందాస్ గౌడ్ రూ.4 వేలు,ఇవ్వగా, కాంగ్రెస్ పార్టీ మర్కుక్ మండల ఉపాధ్యక్షులు ర్యాకం యాదగిరి భాదిత కుటుంబ సభ్యులను పరామర్శించి,50 కిలోల బియ్యంఅందజేశారు.ఈ కార్యక్రమంలో ర్యాకం కనకయ్య, దేవి చంద్రం.కొండ రమేష్, నీరడి రాజు,తదితరులున్నారు.

నవతెలంగాణ- గజ్వేల్

ఇటీవల అనారోగ్యంతో మరణించిన గడ్డమీది ఏసు కుటుంబాన్ని పరామర్శించి బీజేపీ సీనియర్ నాయకులు మాదాడి జశ్వంత్ రెడ్డి ఆర్థిక సాయం అందించారు. గజ్వేల్ పట్టణ కేంద్రానికి చెందిన యువకుడు గడ్డమీది రోశయ్య లింగమ్మ గార్ల కుమారుడు (22) అనారోగ్య కారణాలవల్ల మరణించాడు. ఈ విషయం తెలుసుకున్న బీజేపీ నాయకులు వారి కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి వారికి అండగా ఉంటామని భరోసా కల్పించి ఆర్థిక సహాయంగా రూ.5వేలు వారి కుటుంబానికి అందించేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు బండారు మహేష్, పెండ్యాల శ్రీనివాస్ దేవేందర్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



నవతెలంగాణ-నంగునూరు



నంగునూరు మండలం గట్ల మల్యాల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త బెజ్జరబోయిన గాలయ్య ఇటీవలే అనారోగ్యంతో భాదపడుతూ మృతి చెందిన విషయం తెలిసిందే. గట్లమల్యాల గ్రామంలో గాలయ్య ఎందరో విద్యార్థులకు విద్యాబోధన చేసి మంచి పేరు తెచ్చుకున్నాడు. మృతి చెందిన విషయాన్ని బీఆర్ఎస్ నాయకులు కలిసి మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావుకు ఫోన్‌లో తెలియజేశారు. మాజీ మంత్రి ఆదేశాల మేరకు మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ ఎడ్ల సోమిరెడ్డి మృతుని కుటుంబాన్ని పరామర్శించి రూ.5 వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ రేణుక -వేణుగోపాల చారి, తిరుపతి, శ్రీను, శ్రీకాంత్, పర్శరాములు, ప్రవీణ్, మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మాజీ ఎమ్మెల్సీ ఫారుఖ్ హుస్సేన్ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-రాయపోల్

బడుగు బలహీన వర్గాల నాయకులు మాజీ ఎమ్మెల్సీ ఫారుఖ్ హుస్సేన్ పదవులు ఉన్న లేకున్న నిత్యం ప్రజల మధ్యలో ఉండే నాయకులు మాజీ ఎమ్మెల్సీ ఫారుఖ్ హుస్సేన్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగిందని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు చింతకింది మంజూరు అన్నారు. శుక్రవారం రాయపోల్ మండల కేంద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆయన జన్మదినం సందర్భంగా రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చింతకింది మంజూరు మాట్లాడుతూ దుబ్బాక నియోజకవర్గంలో పేదల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటున్న మాజీ ఎమ్మెల్సీ పదవి ఉన్న లేకున్న దుబ్బాక నియోజకవర్గ ప్రజల మధ్యన ఉండే నాయకులు అని పేర్కొన్నారు. ప్రస్తుతం దుబ్బాక నియోజకవర్గం పరిధిలోని ఆయా గ్రామాల్లో నిరుపేదలకు ఫారుఖ్ హుస్సేన్ నిరుపేదలను ఆదుకోవడం కోసం అనేక సామాజిక సేవ కార్యక్రమాలు చేస్తుంటారు. మరిన్ని పదవులు చేపట్టి దుబ్బాక నియోజకవర్గ ప్రజలకు మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు విష్ణు వర్ధన్ రెడ్డి, దయ్యాల స్వామి, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం



నవతెలంగాణ-నారాయణఖేడ్ రూరల్

దేశంలో అత్యుత్తమ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ అయినా ఎల్ఐసి 68 వసంతాలు సందర్భంగా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో బ్రాంచ్ మేనేజర్ లతీఫొద్దిన్ డెవలప్మెంట్ ఆఫీసర్ షణ్ముఖం ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం చేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు చంద్రశేఖర్ చేసిన సేవలను గుర్తించి శుక్రవారం సన్మానం చేశారు. ఈ సందర్భంగా పోటీలు నిర్వహించారు. ఎల్ఐసి ఏజెంట్ వెంకటేశం సంగారెడ్డి మాధవరావు తుకారం రమేష్ గౌడ్ గణపతి అశోక్ దుర్గయ్య పండరి తదితరులు క్విజ్ పోటీలలో పాల్గొన్నారు . దేశంలోనే అత్యుత్తమమైన ఇన్సూరెన్స్ సంస్థ ఎల్ఐసి జీఎస్టీ ద్వారా దేశానికి 25 వేల కోట్లు చెల్లించిందన్నారు . ప్రస్తుతం వరద బాధితులకు తెలంగాణలో 50 లక్షల పైగా సహాయం అందించడంతోపాటు వివిధ సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు . ప్రతి వ్యక్తి పొదుపును అలవర్చుకొని తన కుటుంబానికి ఆర్థికంగా అండగా నిలవడానికి ఈ ఎల్ఐసి సంస్థ ఉపయోగపడుతుందన్నారు.

హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్‌యూ) ఆధ్వర్యంలో హాస్టల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై శుక్రవారం ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల హాస్టల్లో సర్వే నిర్వహించారు. అనంతరం జిల్లా నాయకురాలు సాత్విక మాట్లాడుతూ, సంక్షేమ హాస్టల్ గురుకుల హాస్టల్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రోజురోజుకు గురుకుల హాస్టల్లలో మరణాల సంఖ్య పెరుగుతుందన్నారు. వీటిపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలన్నారు. సంక్షేమ హాస్టల్లో ఉన్న విద్యార్థులకు పెరిగిన ధరలకనుగుణంగా కాస్మోటిక్ చార్జీలు పెంచాలన్నారు. అద్దె భవనాల్లో కొనసాగుతున్న సంక్షేమ హాస్టల్, గురుకులాలకు పక్కా బిల్డింగ్‌లను నిర్మించాలని డిమాండ్ చేశారు. జిల్లా వ్యాప్తంగా అన్ని హాస్టల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలన్నారు. లేని పక్షంలో రానున్న రోజుల్లో కలెక్టరేట్ ముట్టడికి పిలుపునివ్వాల్సిన అవసరం వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యూ డివిజన్ నాయకులు శ్రీనిధి, అఖిల ,ప్రియా. సిద్దు మంజుల పప్పీ తదితరులు పాల్గొన్నారు.

తడ్కల్ హాస్టల్‌ను తనిఖీ చేసిన ఎంపీడీఓ



నవతెలంగాణ -కంగ్టి

మండలంలోని తడ్కల్ బాలుర వసతి గృహాన్ని స్థానిక ఎంపిడిఒ సత్యయ్య శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించి రికార్డులను పరిశీలించారు. హాస్టల్ చుట్టూ తిరిగి పరిశుభ్రతను పరిశీలించారు. సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వసతి గృహం పరిశుభ్రతతో పాటు భోజనం రుచిగా వండుతున్నారని, సిబ్బంది అందుబాటులో ఉండి సేవలందిస్తున్నారని వార్డెన్ రామప్పను అభినందించారు.

బెస్ట్ టీచర్ అవార్డు అందుకున్న అసిస్టెంట్ ప్రొఫెసర్ హరికృష్ణ



ఎమ్మెల్సీ కోదండరాం చేతుల మీదుగా అవార్డు అందుకున్న హరికృష్ణ

నవతెలంగాణ చిలిపిచేడ్

ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని రాష్ట్రస్థాయి బెస్ట్ టీచర్ గా గురువారం చిలిపిచేడ్ మండలం అంతారం గ్రామానికి చెందిన హరికృష్ణ అసిస్టెంట్ ప్రొపెసర్ మైక్రోబయోలాజి ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి) ఖైరతాబాద్, హైదరాబాద్ రాష్ట్ర ఉపాధ్యయ బెస్ట్ టీచర్ గా ఎంపికై హైదరాబాద్ రవీంద్రభారతిలో ఎమ్మెల్సీ కోదండరాం చేతుల మీదుగా ప్రశాంత పత్రం నగదు బహుమతులను అందుకున్నారు. హరికృష్ణ జాతీయ అంతర్జాతీయ సెమినార్లలో పాల్గొన్నారు. హరికృష్ణ జిజ్ఞాస కమిటీ మెంబర్, గ్రీన్ ఆడిట్ కమిటీ మెంబర్, టీసీ స్టడీ సర్కిల్ కోఆర్డినేటర్ గా, ఎగ్జామినేషన్ సెంటర్, అడ్మిషన్ కమిటీ మెంబర్గా విధులు నిర్వహిస్తున్నారు. హరికృష్ణ రాష్ట్రస్థాయి బెస్ట్ టీచర్ గా ఎంపికైనందుకు కళాశాల అధ్యాపకులు, గ్రామస్తులు, యువకులు, తోటి మిత్రులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా హరికృష్ణ మాట్లాడుతూ మైక్రోబయాలజీ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా బెస్ట్ టీచర్ గా ఎంపికైనందుకు కాళాశాల అధ్యాపక బృందానికి, విద్యార్థులకు అభినందనలు తెలిపారు. అనంతరం అంతారం గ్రామస్తులు హరికృష్ణ కుటుంబ సభ్యులను, తల్లిదండ్రులను సన్మానం చేశారు. ఈ కార్యక్రమం లో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

శాంతియుతంగా పండగలు చేసుకోవాలి

నవతెలంగాణ-నారాయణఖేడ్ రూరల్

నారాయణఖేడ్ పట్టణంలో వినాయక చవితి పండగను శాంతియుతంగా చేసుకోవాలని ఆర్డిఓ అశోక చక్రవర్తి అన్నారు. మున్సిపల్ హాల్‌లో వినాయక చవితి మండపాల కోఆర్డినేటింగ్ మీటింగ్ శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ... మండపాల కోఆర్డినేటర్లు పర్మిషన్లు తీసుకోవాలన్నారు.. హింసాత్మకమైన ఘటనలు జరగకుండా చూసుకోవాలన్నారు ఈ సమావేశంలో కమీషనర్, డిఎస్పి,తహసీల్దారు మున్సిపల్ వైస్ చైర్మెన్ దారం శంకర్, కౌన్సిలర్లు వివేకానంద, రాజేష్, నర్సింలు, హన్మండు, విఠల్, వినాయక మంటపాల నిర్వాహకులు పాల్గొన్నారు.

సత్తయ్య గౌడ్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ

నవతెలంగాణ జిన్నారం

మండల కేంద్రమైన జిన్నారంకు చెందిన సత్తయ్య గౌడ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ మేరకు సత్తయ్య గౌడ్ కుటుంబాన్ని ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు, పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సోదరుడు గూడెం మధుసూదన్ రెడ్డిలు శుక్రవారం పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నేత జిన్నారం వెంకటేశం గౌడ్ సురేందర్ రెడ్డి విజయ భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కోహిర్ ఎస్సైగా గోపతి సతీష్

నవనవతెలంగాణ-కోహిర్

మండలంలోని కోహిర్ ఎస్సైగా గోపతి సతీష్ పదవీ బాధ్యతలు చేపట్టారు. ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతుల పరిరక్షణకు కృషి చేస్తానన్నారు. అసాంఘిక కార్యకలాపాలు, జూదము, అక్రమ మద్యం రవాణా తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సాధిస్తామన్నారు. అదుపులో ఉంచడానికి తన వంతు కృషి చేస్తానన్నారు

వరదలతో నేలకొరిగిన వరి పంట

నవతెలంగాణ-తూప్రాన్ : తూప్రాన్ మండలంలోని మల్కాపూర్ గ్రామంలో గత నాలుగైదు రోజులుగా కురిసిన భారీ వర్షాల కారణంగా భారీగా వరదలు పారాయి. వరద నీటి ప్రవాహంతో ఓ రైతు వరి చేను నీటి ప్రవాహంలో పూర్తిగా నేలకొరిగింది. ఎంతో కష్టపడి, శ్రమించి, వేల రూపాయలు పెట్టుబడి పెట్టి వరి పంట వేస్తే వర్షాల కారణంగా నేలకొరగడంతో బాధిత రైతు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై వ్యవసాయ అధికారులు స్పందించి న్యాయం చేయాలని బాధిత రైతు కోరుతున్నారు.

ఘనంగా అనిల్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ ఐడిఎ బొల్లారం

బొల్లారం మున్సిపల్ వైస్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత అంతిరెడ్డిగారి అనిల్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అనిల్ కుమార్ రెడ్డికి కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుండ్ల మహేందర్ రెడ్డి తన అనుచరులతో వెళ్లి కేక్ కట్ చేయించి పూలమొక్క ఇచ్చి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం భారీ అభిమానులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషుల మధ్య ఘనంగా పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బొల్లారం గ్రామస్తులు, ఎ కే ఆర్ కుటుంబ సభ్యులు,అభిమానులు, జిఏంఆర్ ఫాలోవర్స్ తదితరులు పాల్గొని ఘనంగా పుట్టినరోజు వేడుకలు జరిపారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

నవతెలంగాణ -నారాయణఖేడ్ రూరల్

నారాయణఖేడ్ మండల పరిధిలోని పంచాగామ గ్రామ ఆప్పులు సాయిలుకు రూ. 60 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి శుక్రవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు మున్నూరు కిషన్, బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

నూతన ఎలక్ట్రికల్ స్కూటీ షోరూమ్ ప్రారంభోత్సవం

నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలో ని ఆప్పులు జ్ఞానేశ్వర్ నూతన ఎలక్ట్రికల్స్ స్కూటీ షోరూంను ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి, ఎంపీ సురేష్ షెట్కార్ వేర్వేరుగా శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో యువనేత సాగర్ షేట్కార్ పండరి రెడ్డి మాజీ ఎంపిటిసి, తాహెర్ మండల కాంగ్రెస్ నాయకులు, వెంకట్ రామణ రెడ్డి దత్తు గౌడ్, రామ్ రెడ్డి, జైపాల్ రెడ్డి, పాల్గొన్నారు..

మట్టి విగ్రహాల పంపిణీ

నారాయణఖేడ్ పట్టణంలో మట్టి విగ్రహాలను ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి పంపిణీ చేశారు.

ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన చిన్నారి విద్యార్థులు

నవతెలంగాణ-నారాయణఖేడ్ రూరల్

నారాయణఖేడ్ పట్టణంలో అంగన్వాడి కేంద్రంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిన్నారి విద్యార్థులు సిడిపిఓగా సూపర్వైజర్స్ గా అంగన్వాడి టీచర్ ఆయా తదితర పోస్టులలో వేషాధారణతో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ అనురాధ పాల్గొన్నారు..

అంకితభావంతోనే ఉత్తమ అవార్డు సాధ్యం

నవతెలంగాణ-న్యాల్ కల్

రేజింతల్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల హెచ్ఎం సఫియా సుల్తానా కు జిల్లాస్థాయిలో కలెక్టర్ , జిల్లా విద్యాధికారి , చేతుల మీదుగా ఉత్తమ అవార్డు అందుకున్నారు రేజింతల్ పాఠశాలలో ఏపీసి , గ్రామ నాయకులు సన్మాన కార్యక్రమం చేశారు సన్మాన కార్యక్రమంలో హెచ్ఎం సఫియా సుల్తానాకు ఉత్తమ అవార్డు రావడం పట్ల గ్రామస్తులు శాలువా పూలమాలతో ఘన సన్మానించి అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ రేజింతల్ మాజీ ఎంపిటిసి నల్లవల్లి మల్లిక శ్రీనివాస్ రెడ్డి పాఠశాల విద్యార్థులకు సేవలతో విధి నిర్వహణ అంకితభావంతో పనిచేసినప్పుడు ఉపాధ్యాయులకు ఉత్తమ అవార్డు గుర్తింపు సాధ్యమవుతుంది జిల్లాస్థాయిలో పాఠశాలకు గుర్తింపు పొందడం ఎంతో సంతోషకరం అన్నారు ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ రామేశ్వరి , గ్రామ నాయకులు మల్లిక శ్రీనివాస్ రెడ్డి , మల్ రెడ్డి , శ్రీనివాస్ రెడ్డి , సిరాజుద్దీన్ , తిరుపతి రెడ్డి , శ్రీనివాస్ , విష్ణు , విద్యార్థులు పాల్గొన్నారు ..

శ్రీ వాగ్దేవి పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-ఐడిఏ బొల్లారం

ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని శ్రీ వాగ్దేవి పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయుల దినోత్సవ వేడుకలు నిర్వహించారు. బొల్లారం మున్సిపల్ పరిధిలోని శ్రీ వాగ్దేవి పాఠశాలలో వాగ్దేవి -2, గ్లోరియస్, వ్యాస పాఠశాలలకు సంబంధించిన ఉపాధ్యాయులు సంయుక్తంగా నిర్వహించుకున్నారు. సమాజంలో గురువుల యొక్క సముచిత స్థానం ఉపాధ్యాయుల ప్రాముఖ్యత గురించి శ్రీ వాగ్దేవి పాఠశాల వ్యవస్థాపకుడు ఉదయ్ భాస్కర్ రెడ్డి వివరించారు. ఆయన ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల దినోత్సవ ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయ్ భాస్కర్ రెడ్డి ఉపాధ్యాయులను, పత్రికేయులను ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆట పాటలతో ఘనంగా ఉపాధ్యాయుల దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో శ్లోక పాఠశాల వ్యవస్థాపకుడు హరికృష్ణ రెడ్డి,గ్లోరియస్ కరెస్పాండంట్ సింహాచలం, వశిష్ట పాఠశాల కరెస్పాండంట్ లోకానాదం, బొల్లారం పబ్లిక్ స్కూల్ కరెస్పాండంట్ ప్రభు,వివేకానంద కరెస్పాండెంట్ కరుణసాగర్ రెడ్డి, పాఠశాల ఇంచార్జిలు సాగరిక, గిరిజ, పవిత్ర, రష్మిత, స్థానికులు గుండ్ల మహేందర్ రెడ్డి, కిషోర్, శ్రీనివాస్ రెడ్డి, నరసింహ రెడ్డి, వినోద్, రామకృష్ణ, చంద్రశేఖర్,పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు ఉన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం



నవతెలంగాణ-సంగారెడ్డి

దేశ భవిష్యత్తు రేపటి భావిభారతులైన నేటి విద్యార్థులపై నున్నదని, ఆ భావి భారత పౌరులను తయారు చేయు బాధ్యత ఈనాటి ఉపాధ్యాయులదే నని, ఆదిశగా ఉపాధ్యాయులు కృషి చేయాలని ప్రత్యేక అతిథి డిస్ట్రిక్ట్ చైర్మన్ లయన్ శంకరి విజయందర్ రెడ్డి అన్నారు. భారత ద్వితీయ రాష్ట్రపతి డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ 136 వ జయంతి ని పురస్కరించుకొని లయన్స్ క్లబ్ ఆఫ్ సంగారెడ్డి ఆదర్శ అధ్యక్షులు జార్జ్ మాథ్యూ అధ్యక్షతన పోతిరెడ్డిపల్లిలోని శ్రీ సాయి బ్యాంకెట్ హాల్ లో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథి పట్లోళ్ల ప్రశాంత్ రెడ్డి వారి తండ్రి స్వర్గీయ రిటైర్డ్ ఉపాధ్యాయులు న్యాయవాది పట్లోళ్ల శ్రీనివాసరెడ్డి జ్ఞానకార్థం సంగారెడ్డి నియోజకవర్గం లోని 40 మంది ఉత్తమ ఉపాధ్యాయులను ఘనముగా సత్కరించారు. ఈ కార్యక్రమములో రీజియన్ చైర్మన్ లయన్ యన్. కరుణాకర్ గౌడ్, జోన్ చైర్మన్ లయన్ మంగళపర్తి వెంకటేశం,అధ్యక్షులు లయన్ జార్జ్ మ్యాథ్యూ,కార్యదర్శి లయన్ యన్. రామప్ప, కోశాది కారి యస్. క్రిష్ణ,ప్రోగ్రామ్మింగ్ అధికారులు జి. అనంతయ్య,జే. ప్రభాకర్, క్వెస్ట్ చైర్మన్ యల్. మల్లేశం, బోర్డు ఆఫ్ డైరెక్టర్స్ సునీల్ కుమార్, వెంకన్న, పి. ఆర్. ఓ. ప్రభాకర్ రెడ్డి, రీజియన్ కార్యదర్శి సుదీర్ మణికొండ,లయన్ సభ్యులు రాంగోపాల్,మాణికరావు, శ్రీనివాసగౌడ్, రామకృష్ణారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్, శ్రీధర్ రెడ్డి, భరతయ్య, గురుపాదం,తదితరులు పాల్గొన్నారు.